జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | గురువారం 24 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :251 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జల విద్యుత్‌కూ ఎల్‌నినో దెబ్బ



- విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు కష్టాలు...
- తెలంగాణలో విద్యుత్ సంక్షోభం ముప్పు..
- రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు..?
- తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకుంది
- దీంతో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నెలకొంది
- ఎల్‌నినోనే దీనికి కారణంగా తెలుస్తోంది.
- ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి
- దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతుంది.

హైదరాబాద్

రాష్ట్రంలో కరెంట్ కష్టాలు ముంచుకొస్తున్నాయి. ఒకవైపు కరెంటు డిమాండ్ ఆల్‌టైమ్ హైకి చేరుతుంటే.. మరోవైపు కీలక విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తికి బ్రేకులు పడుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం.. జల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం.. థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరత.. ఈ పరిణామాలన్నీ కలిసొస్తే తెలంగాణ పవర్ సిస్టమ్‌పై ఎంత ఒత్తిడి పడుతోంది. ఎల్‌నినోతో రానున్న రోజుల్లో తెలంగాణకు కరెంట్ కష్టాలు తప్పేటట్టు లేదు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. - మిగతా3లో



## నిశ్శబ్దంగా వ్యాపిస్తోన్న హెచ్1ఎన్1 వైరస్

- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్స్
- తెలంగాణలో ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి
- ప్రధానంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉండేవారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటోంది
- హెచ్1ఎన్1 వైరస్‌పై వైద్యుల అవగాహన

హైదరాబాద్

రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా ఏ (హెచ్1ఎన్1) వైరస్ చాప కింద నీరులా వ్యాపిస్తోంది. హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి కేసుల తాకిడి పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీని ద్వారా చాలా మంది ఇబ్బందికి గురికాకపోయినప్పటికీ కొందరి లో తీవ్ర న్యుమోనియాకు దారితీస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్‌లో ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో ఇటీవల ఈ వైరస్ కారణంగా ఒక రోగి మరణించినట్లు సమాచారం. అయితే - మిగతా3లో



## 'ఓట్ల చోరీ' ఆరోపణల్లో వాస్తవం లేదు

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

- టూరిజం సమ్మిట్ లో 'చరైవేతి.. చరైవేతి' శ్లోకాన్ని ఉటంకించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- పర్యాటక అనుకూల విధానాలను వివరించిన కేంద్ర మంత్రి
- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని వెల్లడి

## 'సర్'పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

- ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం
- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు
- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ




## జూరాల కాల్వలకు సాగునీరు విడుదల



- డీకే శివకుమార్‌కు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు
- తెలంగాణకు నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం
- విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో నిర్ణయం
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో భేటీలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు



## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

## సీఎస్‌తో ఉద్యోగుల ఐకాస చర్చలు విఫలం

- మళ్లీ జేఏసీతో సమీక్షించిన డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాకారం కోసం సీఎస్ సంజయ్ జాజుతో జేఏసీ నేతలు జరిపిన చర్చలు విఫలమయ్యాయి
- డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదంటూ టీజీఈజేఏసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.



హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. నాలుగు ప్రధాన డిమాండ్లలో ఒక్క అంశంపైనా సీఎస్ స్పష్టత ఇవ్వలేదని ఉద్యోగుల జేఏసీ తెలిపింది. దీంతో తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించింది. రేపు జరిగే విస్తృతస్థాయి సమావేశంలో తదుపరి కార్యచరణ ఖరారు చేస్తామని జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు చెప్పారు. ప్రభుత్వ సూచన మేరకు రెండు రోజులుగా వాయిదా పడిన ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం సచివాలయంలో జరిగింది. ఐదు డీఏల్లో కనీసం మూడు ఇవ్వాలని జేఏసీ నేతలు - మిగతా3లో

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

- తెలంగాణకు సునీల్ భన్సల్
- ఏపీకి అరవింద్ భదౌరియా
- రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ
- హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా స్మృతి ఇరానీ
- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జ్‌లను, కో-ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ ఆదేశాలు



## దక్షిణాఫ్రికాలో దారుణం

- దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన
- ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి
- మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్టు వెల్లడి
- నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు
- మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు



# గొల్లప్రోలులో పర్యావరణ హిత 'జాతీయ వినాయకుడి' నిమజ్జనం





: పూల రథంపై ఘనంగా గణనాథుడి ఊరేగింపు

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా గొల్లప్రోలు జు.దీ.జ కాలనీ పుంత రోడ్డులో ప్రతిష్టించిన పర్యావరణ హిత "జాతీయ వినాయకుడి" నిమజ్జన మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా సాగింది. తాపీమేస్త్రి కోలా వీరబాబు గత 15 సంవత్సరాలుగా మట్టి, వరిపిండి, రుద్రాక్షలు, పసుపు కొమ్ములతో రసాయన రహిత విగ్రహాలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ఏడాది రైతు పండించిన బియ్యాన్ని అక్షింతలుగా మార్చి, మూడు రంగుల జాతీయ జెండాతో కలిపి రూపొందించిన "జాతీయ వినాయకుడు" విశేషంగా ఆకట్టుకున్నాడు. మొన్నటి వినాయక చవితి వేడుకల అనంతరం, బుధవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించేందుకు ఒక ట్రాక్టర్‌ను రంగురంగుల పూలు,తో అత్యంత శోభాయమానంగా అలంకరించి ప్రజలను ఆకట్టుకుంటారు. గణనాథుడిని చూసేందుకు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ వేడుకల్లో కాలనీలోని మహిళలు, చిన్న పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, చిన్న చిన్న మట్టి గణపతులను తమ తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో నడుస్తుండగా, యువత భక్తి గీతాలు, తీన్‌మార్ పాటలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపులో సాగారు. చిన్న పిల్లల కోలాహలం, ఆధ్యాత్మిక నినాదాల మధ్య ఊరేగింపు పురవీధుల గుండా సాగి, నిమజ్జన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని, రసాయన విగ్రహాలకు దూరంగా ఉండి జలవనరులను రక్షించుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోలా వీరబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమర్ ముక్తార్ జన్మదిన వేడుకలు




**ప్రజా జ్యోతిజిల్లా బ్యూరో సుబ్బు**అనంతపురం జిల్లా గౌరవనీయులు చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తార్ జన్మదిన వేడుకలు పామిడి మండలమందు గౌరవనీయులు గౌస్ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఉమర్ కి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఆయనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం ఇచ్చినందుకు నారా లోకేష్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని కోరుకుంటూఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్ రెడ్డి రంగస్వామి వెంకటేష్ చౌదరి లాలప్ప రామంజి వలిపి రామంజి ఓబులేసు మారిన బాబు రామంజి 4.వార్డ్ రవి మురళి సురేష్ శరత్ పాల్గొనడం జరిగింది

## భారీ వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాగులు, కాలువల వద్దకు వెళ్లొద్దు**

**ఎస్ఐ బి. రామకృష్ణ హెచ్చరిక**




**కూనవరం సెప్టెంబర్ 23. ప్రజా జ్యోతి కూనవరం:** మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కూనవరం ఎస్ఐ బి. రామకృష్ణ హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప నీటి ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచించారు. చేపల వేటకు, వాహనాలను శుభ్రం చేసుకునేందుకు కాలువలు, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని ఎస్ఐ సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, యువత నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువుల వద్దకు అధిక సంఖ్యలో ప్రజలు వెళ్లకుండా పరిమిత సంఖ్యలో మాత్రమే వెళ్లి నిమజ్జనం పూర్తి చేయాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు సహకరించాలని ఎస్ఐ బి. రామకృష్ణ కోరారు.

## ఆలమూరులో శ్రీమతి బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల వద్ద అధ్వానంగా రోడ్డు.



**ఆలమూరు సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**మండల కేంద్రం ఆలమూరులోని శ్రీమతి బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల వద్ద రోడ్డు అధ్వానంగా మారడంతో విద్యార్థులు, ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లి శ్రీను ఇంటి నుంచి పాఠశాల వరకు రోడ్డుకు అత్యవసర పనుల కింద మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యార్థుల కష్టాలను గమనించి పంచాయతీ, మండల ప్రజాపరిషత్ అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెన్నూరు మండల ప్రజలకు నా హృదయపూర్వక నమస్కారాలు



చెన్నూరు మండల పరిషత్ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా, నాకు ఈ అవకాశం కల్పించి, నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గౌరవనీయులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి, కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వై.ఎస్. అవినాష్ రెడ్డి గారికి, వైఎస్సార్ కడప జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారికి, కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పోచంరెడ్డి నరేన్ రామాంజనేయులు రెడ్డి గారికి, అలాగే చెన్నూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మరియు చెన్నూరు వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులందరికీ నా ప్రత్యేక ధన్యవాదములు. అలాగే, ఈ ఐదు సంవత్సరాల కాలంలో నాకు సహకరించిన మండల ప్రజలకు, ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, పత్రికా మరియు మీడియా మిత్రులకు మరియు నా శ్రేయోభిలాషులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను నమ్మిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై నా వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతాను. మీ అందరి సహకారం, ఆశీస్సులు, ఆదరణ వల్లే ఈ ౫ సంవత్సరాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగాను. చెన్నూరు మండల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.

మీ ప్రేమాభిమానాలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ నాపై ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

హృదయపూర్వక ధన్యవాదములతో
మీ సేవలో...
చీర్ల సురేష్ యాదవ్,
ఎంపీపీ, చెన్నూరు మండలం,
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి.

## విద్యార్థుల ఆరోగ్య రక్షణకు పరిశుభ్రతను పాటించేలా చూడాలి.

పోదూరు ఎంపీడీఓ బి యల్ మంగ కుమారి.



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 23.** విద్యార్థుల ఆరోగ్య రక్షణకు శరీర శుభ్రతను పరిసరాల పరిశుభ్రతను పాటించేలా చూడాలని పోదూరు ఎంపీడీఓ బి యల్ మంగ కుమారి అన్నారు. నులి పురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ శాఖలతో పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జరిపిన సమన్వయ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల 25న నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇచ్చే అల్బెండోజోల్ మాత్రలు ప్రతి విద్యార్థిని విద్యార్థుల కు వెయ్యాలని అన్నారు. మండలంలో వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, అంగన్వాడీ పంచాయతీ రాజ్ శాఖ లు సమన్వయం తో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీఓ మంగ కుమారి సూచించారు. మండల వైద్యాధికారి ఎస్ శ్రీ వాసవి మాట్లాడుతూ పోదూరు మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థులు తల్లితండ్రులు కు ముందు రోజు సమాచారం ఇవ్వాలన్నారు ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చే రోజు ఉదయం అసెంబ్లీ లో విద్యార్దులకు తెలిపి మధ్యాహ్నం భోజనం అయిన పిదప మాత్రలు మింగించాలని తెలిపారు. విద్యార్థులు చేతులు పరిశుభ్రత పాటించటానికి సిబ్బంది ప్రదర్శన చేసి చూపించాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి 2 జి వి సూర్యనారాయణ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం





**దువ్వూరు, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి )** ఐదేళ్లపాటు ప్రజా సేవకు అంకితమైన ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో బుధవారం జిల్లావ్యాప్తంగా మండల పరిషత్ కార్యాలయా ల్లో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా దువ్వూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లపాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించామని, ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల పదవీ కాలంలో సహకరించిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లు జవహర్ బాబు, సుబ్బా రెడ్డిలు, డిప్యూటీ ఎంపీడీఓ హరి కృష్ణ, జడ్పీటీసీ మెర్వ కృష్ణయ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు సాగుపై రైతులకు శిక్షణ

**50 మంది రైతులకు కేబీఎస్‌హెచ్--90 విత్తనాల ఉచిత పంపిణీ.**




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల ఆధ్వర్యంలో అఖిలభారత పొద్దుతిరుగుడు సమన్వయ పథకంలో భాగంగా ఎమ్మిగనూరు మండలం కేవీకే బనవాసి ఆధ్వర్యంలో 50 మంది రైతులకు పొద్దుతిరుగుడు హైబ్రిడ్ కేబీఎస్‌హెచ్--90 విత్తనాలను ఉచితంగా అందజేసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే బనవాసి సమన్వయకర్త డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ పొద్దుతిరుగుడు పంట విస్తీర్ణాన్ని పెంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. వెంకటరమణమ్మ పొద్దుతిరుగుడు పంటను ఆశించే తెగుళ్లు, పురుగుల నివారణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. నజరుద్దీన్ పొద్దుతిరుగుడు సాగులో పాటించాల్సిన మెలకువలను వివరించగా, శాస్త్రవేత్త ఎస్. రమాదేవి కేబీఎస్‌హెచ్--90 హైబ్రిడ్ రకం లక్షణాలు, కార్యక్రమం విశిష్టతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే బనవాసి సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం వేళ అప్రమత్తంగా ఉండాలి, ఎంపీడీఓ రాజు.



**ఆలమూరు సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**గోదావరి, కాలువల్లో గణపతి నిమజ్జనం సందర్భంగా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు ఎంపీడీఓ ఏ.రాజు సూచించారు. ఆలమూరు, మడికి, చొప్పెల్ల గ్రామాల్లోని కాలువ రేవులను పరిశీలించి మండపాల నిర్వాహకులకు జాగ్రత్తలు వివరించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్నచోట రక్షణ జాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వాయుగుండం ప్రభావం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అవార్డు గ్రహీత యామిని దేవిశ్రీని సత్కరించిన మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 23.** సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్నందుకు బెస్ట్ హ్యూమన్ బీయింగ్ అవార్డు పొందిన కె. యామిని దేవి శ్రీ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును మంత్రివర్యుల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పాలకొల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, పాలకొల్లు మండలం లంకలకోడేరుకు చెందిన యామిని దేవిశ్రీ అవార్డు పొందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు ఆమెను అభినందించి పుష్పగుచ్ఛం , పండ్లు, శాలువాతో సత్కరించారు. యువత సమాజ సేవలో ముందుకు రావడానికి యామిని దేవి శ్రీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో సమాజ సేవా కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొంటూ గౌరవం పొందాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. తనను సత్కరించిన మంత్రి నిమ్మలకు యామిని దేవిశ్రీ పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**సెప్టెంబర్ 27 తిరుపతి సదస్సును జయప్రదం చేయండి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్**




**పోరుమామిళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి)** రాష్ట్రంలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్, కంటింజెంట్, డైలీవేజ్, ఎన్.ఎం.ఆర్, పార్ట్ టైం, గెస్ట్, పీస్ రేట్ ఉద్యోగులందరికీ వెంటనే సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని (రెగ్యులర్ చేయాలని) సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పోరుమామిళ్లలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి నందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్, మండల అధ్యక్షుడు సోమయ్య సంయుక్తంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులైన కూరగాయలు, బియ్యం, పప్పులు, నూనెలు, పాల ధరలతో పాటు ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు, వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని, వస్తున్న అరకొర జీతాలు దైనందిన జీవితానికి ఏమాత్రం సరిపోవడం లేదని పేర్కొన్నారు.

**ముఖ్య డిమాండ్లు:**

**రెగ్యులరైజేషన్:** 2014 కంటే ముందు చేరిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులర్ చేయాలి. 2014 తర్వాత చేరిన వారికి 3 నుండి 5 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేసేలా విధాన నిర్ణయం ప్రకటించాలి.

**పదవీ విరమణ భద్రత:** పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలి. ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, మరియు కారుణ్య నియామకాలను కాంట్రాక్ట్ ఉద్యోగులకూ వర్తింపజేయాలి.

**హెచ్ఆర్‌ఏ వేతనాలు:** నేషనల్ హెల్త్ మిషన్ (చీఎవీ), సమగ్ర శిక్ష తదితర పథకాల ఉద్యోగులకు హెచ్ఆర్‌ఏ పాలసీ అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రతి నెలా సమయానికి జీతాలు చెల్లించాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న తిరుపతిలోని యశోద నగర్ నందున్న వేమన విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సుకు ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్లు వసంత, చిలకమ్మ, మాధవి, జ్యోతి, బాలమేరి, ధనమ్మ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమర్ ముక్తార్ జన్మదిన వేడుకలు



**ప్రజా జ్యోతిజిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా గౌరవనీయులు చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తార్ జన్మదిన వేడుకలు పామిడి మండలమందు గౌరవనీయులు గౌస్ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఉమర్ కి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఆయనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం ఇచ్చినందు కు నారా లోకేష్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని కోరుకుంటూఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్ రెడ్డి రంగస్వామి వెంకటేష్ చౌదరి లాలప్ప రామంజి వలిపి రామంజి ఓబులేసు మారిన బాబు రామంజి 4.వార్డ్ రవి మురళి సురేష్ శరత్ పాల్గొనడం జరిగింది

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయనిధి-ఎమ్మెల్యే సత్యప్రభ

**--రూ.8.10 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి స్టాప్ రిపోర్టర్)** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తెలిపారు. ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ప్రత్తిపాడు,ఏలేశ్వరం మండలాలకు చెందిన పలు కుటుంబాలకు మొత్తం రూ.8,10,478 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అందజేశారు. వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాను కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాల ని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీబీఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,ఏలేశ్వరం మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం మండల నాయకులు ధనేకుల వీరభద్రం,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,సూతి బూరయ్య,పసల సూరిబాబు,బుద్ధ సూర్యప్రకాష్,సూతి ప్రభాకర్,చింతలపాటి బుజ్జి రాజు,రుచి రమేష్,ప్రత్తిపాడు మండల నాయకులు మంతెన వెంకటరమణ,అడ్డాల త్రిమూర్తులు,సుంకర సోమరాజు కొప్పన నాని,రామిశెట్టి మునసిబు,సత్యంశెట్టి సీతబాబు యర్రాబత్తుల గోవింద్ నాయుడు,దాకారపు కృష్ణ,బొల్లు కొండబాబు,వెలుగుల నాని,లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 104 వాహన సేవలు నిలిచిపోయాయా?

-గ్రామాలలో జ్వరాలతో ప్రజలు అవస్థలు
-నామమాత్రపు మందులతో తూతూ మంత్రంగా సేవలు
-బుట్టాయగూడెం మండలం 104 వాహనం జంగారెడ్డిగూడెం తరలింపుపై ప్రజలు ఆగ్రహం
-గిరిజన ప్రాంతమన్నా,గిరిజన ప్రజలన్నా ప్రభుత్వానికి అంత నిర్లక్ష్యమా?




**బుట్టాయగూడెం సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):-** ఏజెన్సీ గిరిజన మండలమైన బుట్టాయగూడెంలో వైద్యసేవలు అందిస్తున్న 104 వాహనాన్ని మైదాన ప్రాంత మండలమైన జంగారెడ్డి గూడెం వైద్య సేవల నిమిత్తం అధికారులు తరలించడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలం లోని పలు గ్రామాలలో ప్రజలు జ్వరాలు ఇతర రోగాలతో బాధపడుతున్నారు. పలువురు వృద్ధులు గ్రామాల్లోకి వచ్చి మందులిస్తున్న 104 వాహనంపై ఆధారపడి ఉంటున్నారు. అయితే ఈ మండలంలో పనిచేస్తున్న వాహా నాన్ని జంగారెడ్డిగూడెం తరలించడంవల్ల బుట్టాయగూడెం మండలం లోని నామమాత్రంగా కొన్ని మందులు అట్టపెట్టెలో పట్టుకొని మోటార్ సైకిల్ పై గ్రామాలకు తీసుకువెళ్ళి వైద్య సేవలు అందించడంపై పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులన్నా గిరిజన ప్రాంతమన్నా ప్రభుత్వానికి ఎందుకంత నిర్లక్ష్యం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే గిరిజన ప్రాంతాలలో వైద్యం అందని ద్రాక్షలా ఉంటే ఇప్పుడు 104 వాహనం లేకపోవడంతో అది మరింత ఇబ్బందిగా తయారయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రవేటు వైద్యం చేయించుకోలేక, ప్రభుత్వ వైద్యం అందక ఈ ప్రాంతవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

## గోరుకొల్లు రిజర్వాయర్ లీకేజీ పరిశీలనకు వెళ్లిన సీపీఐ నాయకులపై బెదిరింపులు, దాడులు

**ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి** అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి పోలీసుల వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలి: సీపీఐ




**ప్యాపిలి :** గోరుకొల్లు రిజర్వాయర్ లీకేజీ కారణంగా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించేందుకు వెళ్లిన సీపీఐ నాయకులపై బెదిరింపులు, దాడులకు పాల్పడిన ఘటనలను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి మహేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను పరిశీలించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు ఉన్న హక్కు అని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. అయితే గోరుకొల్లు రిజర్వాయర్ లీకేజీని పరిశీలించేందుకు వెళ్లిన సీపీఐ నాయకులను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం, దాడులకు ప్రయత్నించడం ప్రజా స్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఈ ఘటనలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి వ్యవహరించిన తీరుపై సీపీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఐ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికా రులు తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి పోలీసు అధికారాన్ని ఉపయోగించడం సహించేది లేదని సీపీఐ స్పష్టం చేసింది. గోరుకొల్లు రిజర్వాయర్ లీకేజీపై పూర్తిస్థాయి విచారణ జరిపి, రైతులకు జరిగిన నష్టం మరియు రిజర్వాయర్ భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరింది. పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. అధికార పార్టీ ఒత్తిళ్లకు పోలీసులు లొంగకుండా రాజ్యాంగబద్ధంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సీపీఐ కోరింది. సీపీఐ నాయకులపై బెదిరింపులు, దాడులకు పాల్పడిన వారిపై కూడా చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రజా సమస్యలను ప్రశ్నించే సీపీఐ నాయకులను భయపెట్టడం సాధ్యం కాదని, రైతులు మరియు ప్రజల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని మహేష్ హెచ్చరించారు.

## గుమ్ములూరు హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ.



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 23.** పోదూరు మండలం గుమ్ము లూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకము అమలును తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ బుధవారం తనిఖీ చేశారు. హైస్కూల్లో మొత్తం 286 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా బుధవారం 177 విద్యార్థిని విద్యార్థులు స్కూలుకు హాజరై మధ్యాహ్న భోజనము చేసినట్లు తహసీల్దార్ గుర్తించారు. మెనూను అనుసరించి బుధవారం మిక్స్ వెజిటేబుల్ కర్రీ, ఉడకబెట్టిన కోడిగుడ్డు ఇవ్వవలసి ఉండగా, ఎగ్ ఫ్రైడ్ రైస్ వడ్డించటం గమనించారు. ఎగ్ ఫ్రైడ్ రైస్ రుచి చూసి అది రుచికరముగా లేనట్లు తెలుసుకున్నారు. ఇకపై మెనూ ను అనుసరించి ఆహారము తయారు చేయాలని ఆహారపదార్థాలు మరింత రుచికరంగా తయారు చేయాలని ఏజెన్సీ వారిని తహసీల్దార్ హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం అమలులో పర్యవేక్షణ లోపం లేకుండా చూడాలని పాఠశాల యాజమాన్యంకు సూచించారు.

## ఎమ్మెల్యే సత్యప్రభకు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి ఆహ్వానం

**--కార్యక్రమ వివరాలను వివరించిన రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు**





**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను వైద్యాధికారులు ఆహ్వానించారు. పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో బుధవారం రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఉషశ్రీ, ప్రత్తిపాడు హెల్త్ అసిస్టెంట్ ఎంఫీహెచ్‌ఏ (ఎం) అప్పారావు ఎమ్మెల్యేను కలిసి సెప్టెంబరు 25న నిర్వహించనున్న కార్యక్రమ వివరాలను తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల వయసు పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒకటి నుంచి రెండేళ్ల వయసు పిల్లలకు అర మాత్రను ఒక గ్లాసు నీటిలో కలిపి ఇవ్వనున్నట్లు, రెండేళ్ల నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున అందించనున్నట్లు వివరించారు. సెప్టెంబరు 25న మాత్రలు తీసుకోలేని పిల్లలకు అక్టోబరు 5న మాప్‌అప్ రౌండ్‌లో భాగంగా మాత్రలను పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

## తమ న్యాయమైన డిమాండ్స్ తీర్చాలంటూ జోరువానలో వీఆర్‌ఏలు కాలువలోకి దిగి అర్ధనగ్న జలదీక్ష.




**ఆలమూరు సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యాల యం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్‌ఏలు)చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 8వ రోజుకు చేరింది. మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ ఆధ్వర్యంలో జోరువానలో స్థానికంగా గల పెద్ద కాలువలో అర్ధనగ్న జల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని,అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్‌ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు జల దీక్షలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సెక్రటరీ కంతేటి శివరామారావు,ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు జి.నాగేశ్వరరావు, మండలంలోని వీఆర్‌ఏలు దీక్షలో పాల్గొని నినాదాలు చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. వ్యక్తి దుర్మరణం.



**నందవరం, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని ముగతి గ్రామ సమీపంలోని ఎన్ హెచ్ -167 రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగతి గ్రామనికి చెందిన బారిక ఈశ్వర్ (36) హాలహర్వి నుంచి టీవీఎస్ మోటార్ సైకిల్ పై స్వగ్రామానికి వస్తుండగా ఎమ్మిగనూరు వైపు నుంచి మంత్రాలయం దిశగా వెళు తున్న కర్ణాటకకు చెందిన కియా కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో మోటార్ సైకిల్ పూర్తిగా నుజ్జునుజ్జు కాగా ఈశ్వర్ తలకు, కాళ్లకు తీవ్ర గాయాలతో మృతి చెందాడని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ కుటుంబాలకు అండగా నిలిచిన తిక్కా రెడ్డి



**కౌతాళం,సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం మురళి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భూషణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న వెంటనే కర్నూలు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి హుటాహుటిన వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ. 50,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఏ టీడీపీ కుటుంబానికి కష్టం వచ్చినా,కన్నీరు తుడిచేందుకు, ఆదుకునేందుకు ముందుండే పేరు మన తిక్కా రెడ్డి అని మరోసారి నిరూపించారు. టీడీపీ అంటేనే కుటుంబం ఆ కుటుంబానికి అండగా నిలిచేది తిక్కా రెడ్డి ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప, కొట్రేష్ గౌడ్, మాధవరం అమర్నాథ్ రెడ్డి,కృష్ణమోహన్ రెడ్డి,విజయ రామ రెడ్డి, ఉరుకుంద మాజీ ఎంపీటీసీ కురుగోడప్ప, కుంభలనూరు సర్పంచ్ వీరేష్ ఉరుకుంద రవి, చిరుతపల్లి శివప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలప్రజలకు పోలీస్ శాఖ సూచనలు!..

**భారీవర్షాలు జాగ్రత్తలు పాటించండి!..**

**వాగులు చెరువుల వైపు వెళ్లొద్దు!..**

**ఎస్సై ఎస్.కె.సాధిక్!..**






**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండల ప్రజలకు పోలీసుశాఖ హెచ్చరిక చేశారు. ప్రస్తుతం మండలంలో భారీవర్షాలు పడుతున్న కారణంగా వాగులు చెరువులు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నవి, రైతులు, వ్యవసాయ కూలీలు, మత్యకారు, ఎవరూ చెరువుల వద్దకు కాలువలు వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అంతేకాకుండా అన్నవరం వాగు, జల్లి వారిగూడెం ,వద్ద ఉన్న సోకులేరువాగు తీవ్రంగా ప్రవహిస్తుంది. తగు జాగ్రత్తలు తీసుకొని అటువైపు వెళ్ళకుండా ఉండాలని కోరుతున్నారు. చేపలవేటకు మరియు వాహనాలు శుభ్రం చేసుకోవడానికి కాలువల వద్దకు వెళ్లవద్దని వరరామచంద్రాపురం, ఎస్సై ఎస్.కె సాధిక్, కోరారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎక్కువమంది నిమజ్జనం సమయంలో ఎక్కువమంది వెళ్లకుండా కొంత మంది మాత్రమే చెరువువద్దకువెళ్లి నిమజ్జనం చేసి ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత మంచినీటి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 35 వ వార్డు నందు వార్డు ఇంచార్జ్ బెస్త శివశంకర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఉచిత మంచినీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మరియు దేవరగట్టు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు ఆయన సోదరులకు బెస్త శివశంకర్ మేళతాళాలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మహిళలకు మంచినీటి బిందెలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పేదలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎంతో మంచి మనసుతో బెస్త శివ శంకర్ ఉచిత మంచినీటి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మంచి పనులు చేసే వారికి దేవుడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని ఇలాగే వారు మరిన్ని ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ ప్రజలు ఎవరు మంచినీటికి ఇబ్బంది పడాల్సిన అవసరం ఇక లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు 35వ వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడురాళ్లపల్లెలో వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం







**చాగలమర్రి , సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మూడురాళ్లపల్లె గ్రామంలో బుధ వారం శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తుల చెంతన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి దుర్భాక అనిల్ కుమార్ శర్మ వేంకటేశ్వర స్వామి కళ్యాణం చరిత్రను తలపిస్తూ ప్రతి ఒక్కరికి కన్నుల పండువగా చూసేలా కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి విశిష్ట దాతలుగా డాక్టర్ పులి శ్రీలత రెడ్డి కుటుంబసభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం ఆలయ కార్యకర్తల సమక్షంలో ఉభయదాతలకు శాలువ కప్పి పూలమాల వేసి సత్కరించారు. స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయంలో స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కడప జిల్లా అర్కటవేముల నుంచి భజన బృందంతో స్వామి వారి గానాలతో అలరింపజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి (రిటైర్డ్ ఇంజ నీర్ ) ధర్మపత్ని పద్మావతి, డాక్టర్ పులి శ్రీలత రెడ్డి పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని విజయమ్మ,పులి వందనా రెడ్డి, రామేశ్వర రెడ్డి, కొత్త రామచంద్రా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సేవలపై కేజీబీవీ విద్యార్థులకు అవగాహన సదస్సు









**చాగలమర్రి , సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** బ్యాంకుల్లో అందిస్తున సేవలపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి శనివారం పేర్కొన్నారు. పట్టణంలోని వృతి విద్య కోర్సులు బాగంగా - ఐటి ఐటీఈఎస్ ట్రైనర్ గా పనిచేస్తున్న భువనేశ్వరి దేవి కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులను పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి బ్యాంక్ సిబ్బంది విద్యార్థులకు కంప్యూటర్లో అకౌంట్లను ఏ విధంగా ఓపెన్ చేయాలని తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం పట్టణంలోని కస్తూర్బా పాఠశాల నుంచి" బ్యాంకింగ్ సేవలు విద్యార్థులకు అవగాహన సదస్సు" అనే కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్నటువంటి ఎన్నో రకాల సేవల గురించి అవసరం ఎంతైనా ఉందని అన్నారు మైనర్ స్టూడెంట్లకు బ్యాంకులు ఎలాంటి డిపాజిట్ అమౌంట్ లేకుండా జీరో అకౌంట్లను అందిస్తురన్నారు. ప్రతి విద్యార్థికి సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు వాటి రకాలు ఏ విధంగా వాటిని బ్యాంకులలో ప్రారంభించాలి లాంటి విషయాల గురించి, బ్యాంకుల అందిస్తున్న డిజిటల్ సేవలైన యుపిఐ, మొబైల్ బ్యాంకింగ్ గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలని అంతేకాకుండా చిన్న మొత్తాలతో పెట్టుబడులను ఎలా ప్రారంభించాలి వాటి ప్రాముఖ్యతలను గురించి ఆయన విద్యార్థులకు తెలిపారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల నుంచి విదేశాల్లో చదువుకునే ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు వివిధ రకాల రుణాలు, ఇతర సేవలను బ్యాంకులో అందిస్తున్న తీరును వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి ఒక్కరికి అరచేతిలోనే బ్యాంక్ సేవలు లభ్యమవుతున్నాయన్నారు ఇలాంటి సేవల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు సైబర్ నేరాలను పాల్పడుతున్నారని విద్యార్థులు వారి తల్లితండ్రులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ బ్యాంక్ అధికారి కూడా ఖాతాదారుల యొక్క వ్యక్తిగత వివరాలను ఏటిఎం పిన్ నంబర్లను మొబైల్ ఓటిపిలను అడగరని, అలా అడిగారంటే డబ్బులు కాజేసేవారని అలాంటి ఫోన్ కాల్స్ కు. మెసేజ్లకు స్పందించకూడదని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ యం.స్వప్న కుమారి ఐటి ఉపాధ్యాయులు భువనేశ్వరి దేవి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

: న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్




**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ వీఆర్ఏ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యం లో వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం చేపట్టిన నిరసన దీక్షకు సిపిఐ ఎంఎల్ న్యూ నువ్వు డెమోక్రసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బి.సురేష్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులుగా వీఆర్ఏలు అనేక సంవత్స రాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు సేవలను అందిస్తు న్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వారికి పే స్కేల్ ను అందించకుండా గౌరవ వేతనంను 10,500 రూపాయలు ఇచ్చి వారితో వెట్టిచాకిరిని చేయించు కోవడం జరుగుతున్నది. ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు వారికి సరిపోకపోవడం తో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదు ర్కొంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను అంగీకరించి వారికి పే స్కేల్ ను అమలుపరిచి రెవెన్యూ శాఖలో వారికి ప్రమోషన్లు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం జరిగినది. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వీఆర్ఏ ల డిమాండ్లను పరిష్కరించ కుండా వారి పోరాటాన్ని ఆందోళన తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల కు పే స్కేలును అమలుపరచి నామిని వీఆర్ఏలకు ప్రమో షన్లు ఇవ్వాలి ఉన్నత చదువులు చదువుకున్న వారికి రెవెన్యూ శాఖలోనే ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వారు చేసే ఆందోళన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రామాంజనేయులు భాష నారాయణ తదితరులు పాల్గొనడం జరిగినది.

# తుఫాన్ సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

-ఏవో సుధా మాధురి

--తుఫాన్ ప్రభావంతో పంట నీట మునిగితే వెంటనే నీటిని బయటకు తరలించాలి

--వరి పంటలో తెగుళ్ల నివారణకు వ్యవసాయ శాఖ సూచనలు

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖాధికారిణి నాగం సుధా మాధురి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరి పంట పిలకలు తొడిగే దశలో ఉందని,తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో పంట నీట మునిగే పరిస్థితి ఏర్పడితే రైతులు వెంటనే వర్షపు నీరు బయటకు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే మోటార్లను ఉపయోగించి పొలాల్లోని నీటిని బయటకు తోడి పంటను రక్షించుకోవాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గిన అనంతరం వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తే ప్లాంటోమైసిన్ 100 గ్రాములు, కాపర్ ఆక్సీక్లోరైడ్ 400 మి.లీ. మందులను ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ సీతారామమూర్తి, మణికంఠ, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు



## అనంతగిరి ఘాట్ రోడ్డులో నేలకొరిగిన భారీ వృక్షం.

సహాయక చర్యలు చేపట్టిన పోలీస్ సిబ్బంది.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 23. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. ట?కూరు పంచాయతీ పరిధి బొర్రా జంక్షన్ ప్రసాద్ గార్డెన్ సమీపంలో అరకు ప్రధాన రహదారి అనంతగిరి ఘాట్ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగిందని అనంతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కె శంకర్ తెలిపారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం రాత్రి అరుకు ప్రధాన రహదారి అనంతగిరి ఘాట్ రోడ్డు లో భారీ వృక్షం నేలకొరకడంతో స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం స్థానిక సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని జె.సి.బి వాహన సహాయంతో స్టేషన్ సిబ్బంది తో చెట్టుని తొలగించమన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారుల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగి సుమారు గంట వరకు వాహన రాకపోకలు స్తంభించి ప్రయాణికులు కాస్త ఇబ్బందులకు గురయ్యారని ఆయన పేర్కొన్నారు. దీంతో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని అలాగే అనంతగిరి అరకు లోయలో పర్యటించే పర్యటకులు ఈ రెండు రోజులు వర్షాలు తగ్గేవరకు ఏజెన్సీ ఘాట్ రోడ్డు ప్రయాణం ప్రమాదకరమని అన్నారు రాత్రివేళల్లో భారీ వాహనాలకు అనుమతించడం లేదని అనంతగిరి సబ్ ఇనిస్పెక్టర్ కె శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జోహా సవేరా వైద్య ఖర్చులకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించిన: గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని గుత్తి రోడ్డు టీవీ స్టేషన్ సమీపంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐదవ తరగతి విద్యార్థిని జోహా సవేరా వైద్య ఖర్చుల నిమిత్తం గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదవశాత్తు తండ్రితో కలిసి బైక్‌పై వెళ్తున్న జోహా సవేరా కాళ్లపై వాహనం ఎక్కడంతో తీవ్ర గాయాల య్యాయి. ప్రస్తుతం ఆమె కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న గుమ్మనూరు నారాయణ స్వామి స్పందించారు. కుటుంబ సభ్యులను పిలిపించి వారి పరిస్థితిని తెలుసుకున్న ఆయన, చికిత్సకు అవసరమైన ఖర్చుల కోసం రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందిం చారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## తాళ్లపూడిలో ఘనంగా ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు



**తాళ్లపూడి, సెప్టెంబర్23, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడిలో తెలుగుదేశం పార్టీ నాయకులు నామన పరమేశ్వరరావుఆధ్వర్యంలోగత తొమ్మిది రోజులుగా జరిగిన వినాయక నవరాత్రి పూజలు వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గణపతి నామస్మరణతో తాళ్లపూడి భక్తి పారవశ్యంతో మార్మోగింది.బుధవారం చివరి రోజు కావడంతో ఆలయ కమిటీ సభ్యులు, యువకులు కలిసి వినాయకుడి విగ్రహానికి ఘనంగా వీడ్కోలు పలికి, గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. కాషాయ కండువాలతో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నామన పరమేశ్వరరావు మాట్లాడుతూ సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపి వచ్చే ఏడాది మరింత ఘనంగా ఉత్సవాలు జరుపుదామని పిలుపునిచ్చారు

## వర్షాలకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

– అప్రమత్తమై మరమ్మతులు చేపట్టిన మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్



**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:**ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బురిడీ కంచరం సమీపంలో విద్యుత్ స్తంభం కూలిపోవడంతో వైర్లు తెగిపోగా, కోటిపల్లి రోడ్డు సమీపంలో 11 కేవీ విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే పొందూరు ఎలక్ట్రికల్ ఏఈ సుధీర్ తన సిబ్బందితో ఆయా ప్రాంతాలకు చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను తొలగించి, తెగిపోయిన విద్యుత్ వైర్లకు మరమ్మతులు నిర్వహించారు. అనంతరం కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి కోటిపల్లి, బురిడీ కంచరం గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిం చేందుకు చర్యలు చేపట్టారు. తుఫాన్ ప్రభావంతో ఇతర ప్రాంతాల్లోనూ విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన నేపథ్యంలో సిబ్బంది సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు.

# డీఎస్సీలో జరిగిన అక్రమాలు అవకతవకలు అవినీతి కి నైతిక బాధ్యత వహించి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

– ఆర్టిఐ రాష్ట్ర వైఎస్ఆర్ ఎస్ పార్టీ జూన్ 2 అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ డిమాండ్,



**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** డీఎస్సీ పై సిబిఐ దర్యాప్తుకి ఆదేశించి దోషులను శిక్షించే వరకు సుదీర్ఘ పోరాటం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఉద్యమం కొనసాగుతుందని– కొల్లు త్రినాధ వర్మ కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు, నారా లోకేష్ 100% రాజీనామా చేసి తీరుతాడని అది తర్జువని ఇది భయంకర ఉద్యమం కాకముందే రాజీనామా చేయటం ఉత్తమం– త్రినాధ వర్మ వారం రోజుల క్రితం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు మా పార్టీ అగ్రశ్రేణి నాయకులు ఎమ్మెల్సీలు మరియు కార్యకర్తలు డీఎస్సీలో జరిగిన అక్రమాలు అవకతవకలు స్పోర్ట్స్ బాటలో ఫేక్ సర్టిఫికెట్లతో టెట్ పరీక్ష రాయకుండానే పోస్టులు భర్తీ చేసిన విధానంపై సమగ్ర గ్రూపుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రిలీజ్ చేసి కాంప్ర కార్యాలయంలో నిరసనలు తెలియజేస్తుంటే క్యాంప్ ఆఫీస్ కార్యాలయం ప్రిం సెస్ లోనే డీఎస్సీలో కొత్తగా ఈ మాకు ఉపాధ్యాయులతో సోమవారం స్కూళ్లు ఉండగా స్కూల్ వర్కింగ్ అవర్స్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసనకు ప్రతి నిరసనగా ఆందోళన దిగి పోలీసులు సపోర్టుతో ఇవ్వగలం తెలుగుదేశం నాకు చెందిన గుండాలతో భయంకరమైన స్టేట్మెంట్స్ ఈ విధంగా–ఇవ్వగలం కార్యకర్తలు చావటనికైనా చంపటానికి సిద్ధం అని తొడగొట్టి బెదిరిస్తూ అక్రమ కేసులు పెట్టి రాత్రి 11 గంటల వరకు పోలీసు నిర్బంధంలో ఈ రెడ్బుక్కు రాజ్యాంగం పేరుతో ప్రజలను భయపెట్టి పోలీసు జ్వరంతో జరిగిన అక్రమాలకు అవకతవకలకు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసి సిబిఐ దర్యాప్తు కోరితే అప్పుడు ప్రజాస్వామ్యం క్షమిస్తుంది అప్పుడు నారా లోకేష్ ను వదిలిపెడుతుంది లేకపోతే బ్లడ్ బుక్ రాజ్యాంగం అనే ఈ అస్త్రం డబల్ ఎడ్జ్ నైఫ్ లాంటిది అదే ప్రయోగించిన వ్యక్తినే గురుశిసి కొడుతుంది 2029 తరువాత రాష్ట్రం వ్యాప్తంగా ప్రజలు తిరగ బాటు చేసి కొత్తగా వచ్చిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలే దీనిపై విచారణ చేయమని రెడ్ బుక్కు రాజ్యాంగ బాధితులు రాష్ట్రవ్యాప్తంగా వేలాది కేసులు ఫోటో ప్రభుత్వం పై పెట్టడం దాన్ని ఎదుర్కోవటం తప్పదు ఈ కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తు తెలియని పిల్ల చేష్టల రాజకీయాలు చేస్తుంది ఈ తెలుగుదేశం ప్రభుత్వం దేనికి పెద్ద మొత్తంలో మూల్యం చెల్లించుకోవ డం తప్పదు, డీఎస్సీ అక్రమాల ఆరుగురు పైన కేసులు తప్పదు జైలుకు వెళ్లడం తప్పదు చంద్రబాబు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి రథదానాన్ని ప్రభుత్వాస్తులను ఇసుక మట్టి గ్రావిన్ మైనింగ్ మద్యం మాఫియాలు ప్రైవేటీకరణ దేశంలోనే పెద్ద స్కామ్ గా అమరావతి స్కాం ఉండబోతుంది విజయవాడలో నిరసనలు తెలియజేస్తున్న వైయస్సార్ పి శ్రేణులు ఉద్దేశించి హోంమంత్రి అనిత మాట్లాడుతూ విద్యార్థుల కు భవిష్యత్తును ఇచ్చే గురువులపై ఈ విధమైన దాడులు తప్పని అబద్ధాలు ఆడుతున్న హోంమంత్రి హోమ్ మంత్రి గారు మీరు ఇది వారిలో రాష్ట్రంలో లక్షలాది సీసీ కెమెరాలు పెట్టించే సిద్ధంగా ఉన్నాయని చెప్పిన మీరు లాక్ అభ్యర్థులు కృష్ణలంక బాధితునికి సంబంధించిన వివరాలు మీ సీసీ ఫుటేజ్ లో లభ్యం కాలేదు అంటే ఎంత దౌర్భాగ్య పరిస్థితిలో ఇంటిలిజెన్సీ వ్యవస్థ ఉందో మనకందరికీ తెలుసు తెలుసు అందుకే సంబంధంవంతమైన ఇంటెలిజెన్సీ గాని లా అండ్ ఆర్డర్ గాని ఆంధ్ర రాష్ట్రంలో పనిచేయట్లేదు పనిచేసే ఉంటే నీకు ఆ ధైర్యం ఉంటే డీఎస్సీపై విజయవాడలో నిరసన తెలియజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రసేన నాయకులు మరియు అభ్యర్థులపై ఇవ్వగలుగు నేతలు దాడి చేసినట్లుగా అబద్ధాలు ఆడుతున్న మీరు మీ దగ్గర ఉన్నటువంటి ఇంటిలిజెన్సీ వ్యవస్థ ద్వారా ఆ సీసీ టీవీ ఫోటోసుల ద్వారా యోగలం కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అగ్ర శరీర నాయకుల పైన అభ్యర్థుల పైన నిరసన తెలియజేస్తున్న పైన వారు ఇవ్వగలుగు నేతలు ఏ విధంగా దౌర్జన్యం చేశారో తొడలు కొట్టారు మీకు అర్థమవుతుంది గుండాలు ఎవరనేది అనేటువంటిది ఈ పూర్తిగా ఇప్పటికైనా నిజం తెలుసుకోవలసిందిగా అనితను డిమాండ్ చేస్తున్నాం మీ యోగలం గుండాలతో అక్రమ కేసులు పెట్టించి మీరే గుండాల చేత దాడి చేయించి మళ్లీ వాళ్లపైన అక్రమ కేసులు పెట్టడం నిజం కాదా వీటన్నిటి పైన తర్వాత మా ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణ తప్పక జరుగుతుందని దానికి పూర్తిగా హోంమినిస్టర్ బాధ్యత వహించక వహించక తప్పదు డీఎస్సీలో జరిగిన అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తున్నాం మీకు దమ్ము ధైర్యం ఉంటే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఏం డిమాండ్ చేస్తున్నాం ఒకటో ప్రశ్న గట్టు టెట్ పరీక్ష రాయకుండా ఉద్యోగం పొందటం వాస్తవం కాదా కాలుపైడ్ కాని వారికి ఉద్యోగాలు ఇవ్వటం వాస్తవం కాదా మా రెండో ప్రశ్న పదవ తరగతి చదివిన వారికి పోస్టులు ఇవ్వడం వాస్తవం కాదా మా మూడవ ప్రశ్న స్పోర్ట్స్ కోటాలో 4, 47 జీవోను తీసుకువచ్చి ఆ స్థానంలో వాళ్లకు కావాల్సిన వారికి యోగలం వారికి ఉద్యోగాలను భర్తీ చేయడం వాస్తవం కాదా మా మూడో ప్రశ్న అసలు ఖమ్మంలో స్పోర్ట్స్ అనగా టోర్నమెంట్ జరగపోయినప్పటికీ కూడా అక్కడ జరిగినట్టుగా బ్రేక్ సర్టిఫికెట్లను ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయటం వాస్తవం కాదా మా నాలుగవ ప్రశ్న అలాగే భార్యాభర్తలకు జూడో సర్టిఫికెట్లు ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేసిన మాట వాస్తవం కాదా మా ఐదవ ప్రశ్న అదే జోగేశ్వరరావుకు అతని చెల్లెళ్లకు కోకో స్పోర్ట్స్ లో ఉద్యోగాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా మా ఆరో ప్రశ్న ప్రభాకర్ గౌడ్ అనే వ్యక్తికి పైడ్ కానప్పుడుకి ఉద్యోగం ఇవ్వటం వాస్తవం కాదా ఒక డీఎస్సీ పరీక్షలో 16 వేల మందికి ఉద్యోగాలు భర్తీ చేయలేని అసమర్థ ప్రభుత్వం ఇంత భారీ అవకతవకలు జరిపి నా ఈ విద్యా శాఖ మంత్రి ముఖ్య మంత్రి అయితే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే పరిస్థితి ఏర్పడతాయని మరియు బిసి ఎస్టి ఎస్సీ మైనారిటీ లకు రక్షణ ఈ కోట ప్రభుత్వంలో లేకుండా పోయింది కనుక విద్యా శాఖ మంత్రి డిఎస్సి లో జరిగిన అవకతవకలు అక్రమాలు అవినీతిపై నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసి సిబిఐ దర్యాప్తుకు ఆదేశించి తన చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని అలా లేనట్లయితే తెలుగుదేశం ఆంధ్ర రాష్ట్రంలో కూకట్వేలతో ప్రజల చేత తెగించబడుతుందని భవిష్యత్తు లేని పార్టీల ఉంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ జోన్తో అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ ప్రభుత్వానికి హితవు పలికారు

# అనంతపురం జిల్లాను కరువు జాతీయవిపత్తుగా ప్రకటించాలని మూడవరోజు దీక్షలు



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** అనంతపురం జిల్లాను కరువు జాతీయవిపత్తుగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. గోవిందు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎం.ఎల్ డెమోక్రసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన సమూహిక దీక్షలు బుధవారంతో మూడువ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా వ్యవసాయ రైతు కూలీ కార్మిక జిల్లా నాయకులు దేవేంద్ర వ్యవహరించారు. ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ , ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) సంపూర్ణమైన మద్దతు తెలపడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి గోవిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేంద్ర, ఫిరోజ్ ఖాన్, ఆలం నవాజ్, పి డి ఎస్ సి నాయకులు రాజకుమార్, సాయి, అఖిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నెలకొన్న కరువ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా తక్షణమే ప్రకటించాలి. రైతులకు బ్యాంకులో సంపూర్ణ రుణమాఫీను వెంటనే అమలు చేసి. పశువులకు పశుగ్రాసం కేంద్రాల ఏర్పాటు చేయాలినీ అన్నారు. ఉపాధి హామీ పనులు రోజుకు 700 రూపాయలు ఇవ్వాలినీ రైతులకు గిట్టుబాటు ధర సబ్సిడీ ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే కట్టి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని నష్టపోయిన రైతుకు 50 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా రైతుల కుటుంబాల పిల్లలకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. రైతు కుటుంబాల విద్యార్థులకు పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు ఉచిత విద్య మరియు అవసరమైన విద్యా సహాయాన్ని సకాలంలో అందించాలినీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, సిపిఐ మండల అధ్యక్షుడు, కార్యదర్శి, రాము రాయల్, రామాంజనేయులు యాదవ్, ప్రజెంట్ మండల జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి కుల్లాయప్ప ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీనివాసులు, ఈశ్వరయ్య, ములకలపెంట శాఖ కార్యదర్శి దండు గోవిందు, రామాంజనేయులు, ఉమ్మడి భాష, సయ్యద్ బాషా, సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య చేతివృత్తుల సమైక్య మండల కార్యదర్శి గురుస్వామి, వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు రంగనాయకులు, అబ్దుల్ భాషిత్, బాబురావు, జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలం నవాజ్, ఫిరోజ్ ఖాన్, మాలిక్, రామచంద్ర, పి డి ఎస్ యు నియోజకవర్గ అధ్యక్షులు పి.అఖిల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వై.రాజకుమార్, నియోజక వర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# 11వ ఆయుర్వేద దినోత్సవంపై అవగాహన కార్యక్రమం!





## ఆయుర్వేదం అద్భుతమైన ఔషదం!..

### ప్రముఖ ఆయుర్వేద వైద్యులు స్వర్ణలత!..

**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆయుర్వేద ఔషధం అద్భుతంగా పనిచేసి మనిషి జీవనవిధానంలో మంచి ఫలితాలు ప్రతి బింబిస్తుందని రేఖపల్లి పి.హెచ్.సి,ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు స్వర్ణలత, ఆశాభావం వ్యక్తం చేశారు.బుధవారం 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని వరరామచంద్రాపురం, జడ్పీ హైస్కూల్‌లో ఆయుర్వేదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ స్వర్ణలత, పాల్గొని విద్యార్థులకు ఆయుర్వేద వైద్య విధానం,ఆరోగ్య పరిరక్షణ, సహజ జీవన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఆయుర్వేదం ఒక్కసారి వాడితే మీకే తెలుస్తుందని మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. ఆయుర్వేదం, సహజసిద్ధమైన వన మూలికలతో తయారయ్యే అద్భుత ఔషధమని తెలిపారు. మీరువాడండి ఇంకో పదిమందికి ఆయుర్వేదాన్ని వాడేవిధంగా చూదండని సూచించారు. మనిషి జీవన విధానంలో అద్భుతంగా పనిచేసే ఏకైక ఔషధం ఆయుర్వేదంమని కొనియాడారు. ప్రాచీన కాలం నుంచి ఆరోగ్యపరిరక్షణలో ఆయుర్వేదం కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. నేటి జీవనశైలిలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత,ప్రకృతి సిద్ధమైన జీవనవిధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు, చిన్ననాటి నుంచే ఆరోగ్యం పై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డేటింగ్ యాప్‌తో ఒక వ్యక్తికి వల. కత్తితో బెదిరించి రూ.25,495 దోపిడీ

## అయిదుగురు నిందితుల పట్టివేత. నగదు, కత్తి, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 23,** డేటింగ్ యాప్ ద్వారా ఒక వ్యక్తిని మాయమాటలతో ప్రలోభపెట్టి నిర్మానుష్య ప్రాంతానికి రప్పించి కత్తితో బెదిరించి నగదు, ఏటీఎం కార్డులు, సెల్‌ఫోన్ దోచుకున్న ఐదుగురు సభ్యుల ముఠాను పాలకొల్లు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.20 వేల నగదు, కత్తి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఈ నెల 14న సాయంత్రం 7.30 గంటలకు నిందితుల్లో ఒకరు 'గ్రైండర్' డేటింగ్ యాప్ ద్వారా ఫిర్యాదుదారుడిని సంప్రదించాడు. అనంతరం మాయమాటలతో ప్రలోభపెట్టి పాలకొల్లు మండలం ఆరట్లకట్ట గ్రామ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి రప్పించాడు. అప్పటికే అక్కడ నలుగురు నిందితులు వేచి ఉన్నారు. ఐదుగురూ కలిసి కత్తితో బెదిరించి ఫిర్యాదుదారుడి పర్సులో ఉన్న రూ.3 వేల నగదును బలవంతంగా తీసుకున్నారు. సెల్‌ఫోన్, రెండు ఏటీఎం కార్డులను లాక్కొని వాటి పాస్‌వర్డ్, ఏటీఎం పిన్ వివరాలను తెలుసుకున్నారు. నిందితుల్లో ఇద్దరు సెల్‌ఫోన్, ఏటీఎం కార్డులతో అక్కడి నుంచి వెళ్లిపోగా.. మిగిలిన ముగ్గురు ఫిర్యాదుదారుడిని అక్కడే నిర్బంధించారు. సుమారు మూడు గంటల పాటు నిర్బంధించిన అనంతరం రాత్రి 11 గంటల సమయంలో బయటకు వెళ్లిన ఇద్దరు తిరిగి వచ్చి సెల్‌ఫోన్, ఏటీఎం కార్డులను అతనికి అప్పగించారు. అనంతరం ఐదుగురూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత తన ఆర్థిక లావాదేవీలను పరిశీలించగా ఫోన్‌పే ఖాతా, ఏటీఎం కార్డుల ద్వారా మొత్తం రూ.22,495 నగదు ఉపసంహరణ, బదిలీ జరిగినట్లు ఫిర్యాదుదారుడు గుర్తించాడు. తనను ఈ విధంగా కత్తితో బెదిరించి, చంపుతామని భయపెట్టి మొత్తం రూ.25,495 దోచుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై ఈ నెల 21న పాలకొల్లు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 112/2026, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 308(4) రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అద్నాన్ నయీమ్ అస్మీ ఆదేశాల మేరకు, నరసాపురం సబ్ డివిజన్ ఎస్‌డీపీవో ఎం. సుధాకర్‌రావు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బృందం నిందితుల ఫోన్‌పే లావాదేవీలను అనుసరించడంతోపాటు నిఘా సమాచారాన్ని సేకరించి, సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించారు. ఈ క్రమంలో బుధవారం పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామంలో నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.అరెస్టయిన నిందితులలో ముగ్గురు పెనుమంట్ర మండలం.నెలమూరు గ్రామంకు చెందిన మంగం అఖిల్ (19) ఒరుగంటి మోహన్ తేజ వర్మ (20), పీతల భీమ కార్తిక్ (22) కాగా మరో ఇద్దరు పెనుగొండ మండలం కోటాలపర్రు గ్రామంకు చెందిన పితాని సతీష్ (19), గుత్తుల సురేంద్ర (19) ఉన్నారు. నిందితుల నుంచి రూ.20 వేల నగదు, ఒక కత్తి, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏపీ 07 డీవై 7811 నంబరు గల డ్యూక్ బైక్, ఏపీ 39 ఎస్‌జెడ్ 3204 నంబరు గల యమహా ఆర్15 బైక్ ఉన్నాయి. నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో వేగవంతంగా చర్యలు తీసుకుని, అంకితభావంతో పనిచేసిన దర్యాప్తు బృందాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అభినందించారు. ఈ సందర్భంగా నరసాపురం సబ్ డివిజన్ ఎస్‌డీపీవో ఎం. సుధాకర్‌రావు మాట్లాడుతూ.. ప్రజలు డేటింగ్ యాప్‌ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఇలాంటి నేరాలకు గురైతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన తాసిల్దార్ రజనీకాంత్ రెడ్డికీ అభినందనలు తెలిపిన జాప్ కమిటీ సభ్యులు

**కౌతాళం,సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన కౌతాళం తహసీల్దార్ (ఎమ్మార్వో) రజినీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. తమకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) కౌతాళం మండల కమిటీ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల సమస్యల పట్ల తాము సానుకూలంగా ఉంటామని,రెవెన్యూ విభాగానికి మరియు పాత్రికేయులకు మధ్య నిరంతరం మంచి సమన్వయం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కౌతాళం మండల అధ్యక్షుడు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి నరేష్,కోశాధికారి ఈరన్న ఉపాధ్యక్షులు శరణబసవ, సిద్ధ,వలి భాషా, లింగేష్, వంశీ గౌరవ సలహాదారులు బసవరాజు సహాయ కార్యదర్శి నారాయణ, ఖాసిం సభ్యులు రమేష్ ముదుకప్ప, ఖాదర్ బాషా, జట్టప్ప పాల్గొన్నారు.



# రాజ్యాంగం అంజన్నని గౌరవపూర్వకంగా కలిసిన భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల వేణుగోపాల్

**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నాడు నేడు భారత రాజ్యాంగం అంజన్న అనే పోరాట వీరుడుని మర్యాదపూర్వకంగా బుధవారం సికింద్రాబాద్ జీడిమెట్ల అంబేద్కర్ భవనం వద్ద భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల. వేణుగోపాల్ గౌరవపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. మన భారత దేశ రాజ్యాంగం భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడికి నియమ నిబంధనలతో కూడుకున్న గ్రంథం కాబట్టి ప్రజలకు చిన్నతనం నుండే ప్రాథమిక హై స్కూల్ నందు విడతల వారీగా పాఠ్యపుస్త కంలో చేర్చాలని గత కొన్ని సంవత్సరాలుగా భారత రాజ్యాంగం అంజన్న పోరాటం చేస్తూ ఉన్నాడు. కానీ మన భారత దేశ వ్యవస్థ చిన్నతనంలోనే విద్యార్థులకు రాజ్యాంగం ఇస్తే మన మనగడం సాగదు అని వారికి తెలుసు కనుక చిన్నప్పటినుంచే మతం పిచ్చి వైపు అడుగులు వేసే దిశగా చర్య తీసుకుంటూ ఉన్నారు. ఎందుకంటే హర్ ఘర్ తిరణ్ పేరుతో ప్రతి ఇంటికి జెండాను పంచినట్లు ప్రతి ఇంటికి భారత రాజ్యాంగ పుస్తకాన్ని ప్రతి ఇంటికి పంచి పెట్టాలన్న ఆలోచన ఏ పార్టీకి దమ్ము లేదు అయిన భారత రాజ్యాంగం అంజన్న ప్రాథమిక స్కూల్లో పాఠ్యాంశ పుస్తకంలో భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఉద్యమిస్తున్న ఈ ఉద్యమానికి దేశంలో నలుమూలల నుండి స్పందన వచ్చి ప్రతి రాష్ట్రంలోను అవగాహన పెరిగి దేశమంతట హైస్కూల్లో పాఠ్యపుస్తకంలో భారత రాజ్యాంగం అమలు చేయాల్సిందే అని భారత రాజ్యాంగ అవగాహన వేదిక డిమాండ్ చేస్తుంది. భారత రాజ్యాంగం మన దేశానికి మహోన్నత మార్గదర్శకం సమానత్వం స్వేచ్ఛ న్యాయం సౌభ్రాతృత్వం ప్రతి పౌరుడి హక్కులను కాపాడుతూ, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందించే ప్రపంచంలో నే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి మన భారత రాజ్యాంగం. రాజ్యాంగాన్ని తెలుసుకుం దాం హక్కులను కాపాడు కుందాం! జై భీమ్ । జై భారత్ । జై భారత రాజ్యాంగం. రాజ్యాంగం అంజన్న జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన అంజన్న చేస్తున్న పోరాటం ఫలించాలని దేశంలో అమలు కావాలని భారత రాజ్యాంగం అవగాహన వేదుక మరొకమారు డిమాండ్ చేస్తూ ఉన్నది.



# హాల్వి మహంతేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికీ 2లక్షల రూపాయులు విరాళం ఇచ్చిన తిక్కరెడ్డి

**కౌతాళం, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**ంకర్నూలు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలో ప్రసిద్ధి హాల్వి మహంతేశ్వర స్వామి మఠం అభివృద్ధి కొరకు రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) విరాళంగా అందజేయడం జరిగింది. హాల్వి మహంతేశ్వర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ అభినవ మహంతేశ్వర స్వామి వారికి ఈ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మఠాధిపతులు శ్రీ అభినయ మహంత స్వామి వారు తిక్కారెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఆధ్యాత్మిక సేవలోనూ ధార్మిక కార్యక్రమాల్లోనూ తిక్క రెడ్డి గారు ఎల్లప్పుడూ ముందుంటారని మఠం నిర్వాహకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప, కొట్రేష్ గౌడ్, మాధవరం అమర్నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి,విజయరామ రెడ్డి ,ఉరుకుంద మాజీ ఎంపీటీసీ కురుగోడప్ప, కుంభలూరు సర్పంచ్ వీరేష్,ఉరుకుంద రవి, చిరుతపల్లి శివప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి పేరిట ప్రతిభా బహుమతి.

కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర వితరణతో శాశ్వత నిధి ఏర్పాటు.



**పాలకొల్లు.ప్రజాజ్యోతి.:సెప్టెంబర్ 23.** పాలకొల్లులో ఎ యస్ ఎన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి పేరిట శాశ్వత ప్రతిభా బహుమతిని ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం బుధవారం తెలిపారు. ఇందుకు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ జీతాలనుండి డెబ్బై ఐదు వేల రూపాయల విరాళాన్ని అందించగా ఆ మొత్తాన్ని తమ నేతృత్వంలో ఒక బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలిపారు. ప్రతిభా బహుమతి ఇవ్వటానికి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఇచ్చిన ఈ నిధిపై వచ్చే వడ్డీతో రాబోయే 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రతి ఏటా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ మెరిట్ బహుమతిని అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేసారు స్థానిక విద్యార్థుల భవిష్యత్తును కాంక్షిస్తూ, వారిలో మరింత పోటీతత్వాన్ని పెంపొందించేందుకు తమ వంతు బాధ్యతగా ఈ విరాళాన్ని అందించిన అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం అభినందించారు. కళాశాల సిబ్బంది చూపిన ఈ ఉదారత, సేవా భావం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా బూసి వెంకటస్వామి,అకడమిక్ కోఆర్డినేటర్ సుమలత, జువాలజీ శాఖాధిపతి డా యం రామకృష్ణ,ఆంగ్ల శాఖాధిపతి కె శామ్యూల్, అర్థశాస్త్ర శాఖాధిపతి డా శ్రీరామ్ వి నరేంద్ర, గణిత విభాగాధిపతి యం శేఖర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతు పొలంలో కలెక్టర్



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాన్ని లెక్కచేయకుండా గొడుగు పట్టుకుని రైతు పొలంలోకి వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ,పంట పరిస్థితిని స్వయంగా పరిశీలించడంతో పాటు రైతుతో నేరుగా మాట్లాడి సాగు వివరాలను తెలుసుకున్నారు. భట్టిప్రోలు మండలం పెద్దపులివర్రు గ్రామంలో పామాయిల్ సాగు చేస్తున్న రైతు నాదెండ్ల రామకోటేశ్వరరావు పొలాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు.ఆరు ఎకరాల్లో మూడేళ్లుగా సాగు చేస్తున్న పామాయిల్ తోటలో కలియతిరిగిన కలెక్టర్.. పెట్టుబడి వ్యయం, మొక్కల సరఫరా, అంతర పంటలు, దిగుబడి తదితర అంశాలపై రైతును అడిగి తెలుసుకున్నారు. ఒక హెక్టారుకు సుమారు 15 వేల రూపాయలు విలువైన పామాయిల్ మొక్కలను ప్రభుత్వం ఉచితంగా అందించిందని రైతు వివరించారు.తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలికంగా ఆదాయం పొందే అవకాశం ఉన్న పామాయిల్ సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పంట వేసిన ఐదేళ్లకు దిగుబడి ప్రారంభమవుతుందని, తొలి దశలో ఎకరాకు 6 నుంచి 8 టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని, క్రమంగా అది 14 టన్నుల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.ఎలినినో వంటి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ, అంతర పంటలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ తోటల్లో అంతర పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పామాయిల్ సాగుకు సంబంధించిన అంశాలపై అజంతా సోయాబీన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో కలెక్టర్ అక్కడికక్కడే చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో 186 హెక్టార్లలో పామాయిల్ సాగవుతోందని, దీనిని 550 ఎకరాలకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఖలీల్, రేపల్లె ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దారులపై అభివృద్ధి అడుగులు



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మరో అడుగు పడింది. కర్లపాలెం మండల పరిధిలోని యం.వి. రాజుపాలెంలో రెండు కీలక రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం శంకుస్థాపన చేశారు. మొత్తం 2.43 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు.యం.వి. రాజుపాలెంలోని దండుబాట రహదారి నిర్మాణానికి,కోటి రూపాయలు అక్కడి నుంచి తారకరామ ఎస్టీ కాలనీ వరకు నూతన రహదారి నిర్మాణానికి మరో 1.43 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే ఆయా గ్రామాలు, కాలనీల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.శంకుస్థాపన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన రహదారులు, ఇతర సౌకర్యాల కల్పనపై దృష్టి సారించి పనులను చేపడుతున్నామని చెప్పారు. నియోజకవర్గంలో గుర్తించిన ప్రజా సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు మద్దాల ముసలయ్య, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పిట్ల వసంతరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి నక్కల వెంకటస్వామి, జనసేన మండల అధ్యక్షుడు శ్రీకృష్ణ, బీజేపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు షేక్ కరిముల్లా, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు,

## రెవెన్యూ అంశాలపై ఆర్డీఓ సమీక్ష



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సబ్ డివిజన్ పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఆర్డీఓ హరికుమార్ సమీక్ష నిర్వహించారు. బాపట్ల ఆర్డీఓ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఆరు అంశాలపై పురోగతిని సమీక్షించారు.రీ,సర్వే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారం, నిషేధిత భూముల అంశం, అర్హులైన వారికి ఇళ్ల మంజూరు, పట్టాదారు పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆయా అంశాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దార్లు, సర్వేయర్లు, సిబ్బందికి ఆర్డీఓ సూచించారు.ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్ణీత కాలపరిమితిని పాటిస్తూ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

– వరద పరిస్థితులపై పరిశీలించిన ఆర్డీవో ప్రత్యూష



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) సాయి ప్రత్యూష బుధవారం నాగావళి నదీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. పొందూరు మండలం గంగ్రేడు, సింగూరు, బొడ్డేపల్లి, మొదలవలస, రెల్లిగడ్డ తదితర గ్రామాల్లో పర్యటించి కాలువలు, నదీ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు.వర్షాల కారణంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సూచించారు.గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఆర్డీఓ తో పాటు తహసీల్దార్ వెంకటేష్, వెంకట రామాంజనేయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు మూసివేత సీఐ గోపాలకృష్ణ



**చింతూరు సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజు పూసం** తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని, కొండ చరియలు విరిగిపడవచ్చునని అందువల్ల చింతూరు పోలీస్ సర్కిల్లోని మోతుగూడెం, పోల్లూరు, ఫోర్ బే క్యాంపు, వాటర్ ఫాల్స్, డొంకరాయి తదితర పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రజలు ఇళ్లల్లోనే నివసించాలని వర్షాలకు బయటకు రాకూడదని, ప్రమాదకరమైన వాగులు వంకలు దాటకూడదని పేర్కొన్నారు. ఈ తుఫాను తగ్గే వరకు చింతూరు పోలీస్ సర్కిల్లో ని పర్యాటక ప్రదేశాల్లో పర్యాటకులు ఎవరు రాకూడదని తెలిపారు.

## దేవిచౌక్ దుర్గమ్మవారి పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్న కంబాల



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) సెప్టెంబర్ 23:** గోకవరం దేవీచౌక్‌లో కొలువుతీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన, పందిరిరాట మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత దేవీచౌక్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర వేడుకలని అన్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో గోకవరం ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, అభివృద్ధి నెలకొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, సిబ్బంది, తదితరులు

# గణపతి బొప్పా మోరియా..





### పూలు,పండ్లతో కనువిందు చేసిన గణనాథుని శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిమజ్జనం

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు రాయవరం సెంటర్ వినాయకుడి ఆలయంలో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జన మహోత్సవం భక్తుల జయజయధ్వనాలు, కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. నవరాత్రుల పాటు విశేష పూజలందుకున్న స్వామివారిని సాగనంపేందుకు స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మరియు మెయిన్ రోడ్డులోని వ్యాపారస్తులు అందరూ కలిసికట్టుగా, ఒకే తాటిపైకి వచ్చి ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు ఘనంగా నిర్వహించారు.

**నయనానందకరంగా వాహన అలంకరణ**

ఈ నిమజ్జన మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారి ఊరేగింపు వాహనాన్ని ఎంతో ప్రత్యేకంగా సిద్ధం చేశారు. ఒక తోపుడు బండిని రకరకాల పండ్లు, రంగురంగుల పూలదండలతో ఎంతో నయనానందకరంగా అలంకరించారు. ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో ముస్తాబైన ఆ తోపుడు బండి మధ్యలో వినాయక స్వామి విగ్రహాన్ని ఉంచి ఊరేగింపును ప్రారంభించారు. ఈ వినూత్న అలంకరణ శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గణనాథుని శోభాయాత్ర పట్టణంలోని ముఖ్య వీధుల గుండా అత్యంత కోలాహలంగా సాగింది. భక్తుల జయజయధ్వనాలు, 'గణపతి బొప్పా మోరియా' నినాదాలతో గొల్లప్రోలు పురవీధులు మారుమోగాయి. యువకుల తీన్మార్ డాన్సులు, పాటల హోరు, సాంప్రదాయ వాయిద్యాల మధ్య బాణాసంచా కాలుస్తూ ఊరేగింపు ధూమ్ ధామ్‌గా ముందుకు సాగింది. మెయిన్ రోడ్డు గుండా సాగిన ఈ కనువిందు చేసే శోభాయాత్రను చూసేందుకు మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు మరియు స్థానిక వ్యాపారస్తులు రోడ్ల ఇరువైపులా పెద్ద ఎత్తున వచ్చారు. భక్తిశ్రద్ధలతో నిమజ్జనం పట్టణమంతా కోలాహలంగా సాగిన శోభాయాత్ర అనంతరం, రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతానికి గణనాథుని విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఆలయ అర్చకులు స్వామివారికి పుణ్యాహవాచనాలు, మంగళ హారతులు నిర్వహించారు. అనంతరం భక్తుల అశ్రునయనాల మధ్య, భక్తిశ్రద్ధలతో గణనాథుని విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ ముగింపు వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, వ్యాపారస్తులు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "మళ్లీ ఏడాది త్వరగా రమ్మంటూ" స్వామివారికి వీడ్కోలు పలికారు.

# బైపాస్ రోడ్డు కోసం శంఖవరం ప్రజలు పోరుబాట!





### 25 నుంచి ఐదు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు

**శంఖవరం: సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి న్యూస్)** లారీల రాకపోకలతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న శంఖవరం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. బైపాస్ రోడ్డు నిర్మాణంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25 నుంచి వరుసగా ఐదు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలకు సిద్ధమైంది. బైపాస్ రోడ్డు నిర్మాణానికి హామీ వచ్చే వరకు శాంతియుత పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని సంఘం నాయకులు స్పష్టం చేశారు.గ్రామంలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై భారీ లారీల రాకపోకల కారణంగా ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంఘం ఉపాధ్యక్షులు గునపర్తి అపురూప్, ప్రధాన కార్యదర్శి పర్వత రామకృష్ణ తెలిపారు. లారీలను నిలిపివేసే పరిస్థితులు ఏర్పడినప్పుడు గ్రామంలో శాంతిభద్రతలకు కూడా విఘాతం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇప్పటికే ఈ సమస్యపై కాకినాడ జిల్లా కలెక్టర్ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేసినప్పటికీ బైపాస్ రోడ్డు అంశంపై తగిన చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. దీంతో ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బైపాస్ రోడ్డు నిర్మాణానికి స్పష్టమైన హామీ వచ్చే వరకు రిలే దీక్షలు, ఇతర శాంతియుత కార్యక్రమాలు కొనసాగిస్తామని సంఘం నాయకులు ప్రకటించారు.అనంతరం శంఖవరం గ్రామంలోని ప్రధాన కూడళ్లలో దుకాణాలు, హోటళ్లు, పాన్‌షాపులు, ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేసి బైపాస్ రోడ్డు ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మేకల కృష్ణ, కోశాధికారి గుద్దాటి నాగేశ్వరరావు, బొమ్మిడి చిట్టిబాబు, బొర్రా వీర వెంకట సత్యనారాయణ, పడాల చంటిబాబు, రేలంగి బాబురావు, మోకిరెడ్డి పెదకాపు, కొంగు రమేష్, బత్తిన తాతాజీ, పాలపర్తి నాగేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు, ప్రగడ ప్రసాద్, షేక్ మదీనా తదితరులు పాల్గొన్నారు

# కాలువల్లో గుర్రపుడెక్క, తూముల్లో పేరుకుపోయిన చెత్త

-కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం
-- తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలి
-తిమ్మాపురం మాజీ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ విజ్ఞప్తి

**?కాకినాడ రూరల్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ రూరల్ మండలం పరిధిలోని రమణయ్యపేట, తిమ్మాపురం సరిహద్దు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో సమీప కాలనీల ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువలు, పైపు కల్వర్టుల వద్ద భారీగా పేరుకుపోయిన గుర్రపుడెక్క, ఘన వ్యర్థాల కారణంగా వర్షపు నీరు సాఫీగా సాగక వెనక్కి తన్నుకొస్తోంది. ఈ సమస్యపై తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు.

**కాలువ నిండా గుర్రపుడెక్క మూసుకుపోయిన తూములు**

రమణయ్యపేట పంచాయతీ డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న పేట కాలువ (డ్రైన్) ప్రస్తుతం గుర్రపుడెక్కతో పూర్తిగా నిండిపోయింది. కాలువపై ఉన్న పైపు కల్వర్టు తూములు ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారంతో పూర్తిగా జామ్ అయిపోయాయి. దీనితో నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందని మాజీ సర్పంచ్ తెలిపారు.ముంపు ప్రమాదంలో పలు కాలనీలు నీరు ముందుకు సాగకుండా రివర్స్‌లో వస్తుండడంతో ఇప్పటికే పరిసర ప్రాంతాల్లోని ఇళ్ల వద్దకు నీరు చేరుతోందని ఆయన పేర్కొన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ?అవంతి నగర్,?మారుతీ నగర్,?రేపాక గార్డెన్ తదితర పరిసర కాలనీలు తీవ్ర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కాలనీల్లోకి నీరు చేరుతోందని తనకు సమాచారం అందించడంతో స్వయంగా వచ్చి పరిస్థితిని సమీక్షించినట్లు ఆయన తెలిపారు. జేసీబీలు, పారిశుద్ధ్య సిబ్బందితో అత్యవసర పనులు చేపట్టాలి ఈ ప్రాంతంలో ప్రమాదకర పరిస్థితిని నివారించేందుకు





పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని బెజవాడ సత్యనారాయణ కోరారు. తక్షణమే పారిశుద్ధ్య సిబ్బందిని, అవసరమైతే జేసీబీ యంత్రాలను రంగంలోకి దించి కాలువలోని గుర్రపుడెక్కను, పైపు కల్వర్టుల తూముల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాలనీవాసులకు ఎలాంటి అసౌకర్యం, నష్టం కలగకుండా యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

## చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దు

-- మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి.



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ):** స్వచ్ఛత హి సేవా--2026 కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో బుధవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సోమప్ప సర్కిల్ తదితర బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య సిబ్బంది శుభ్రత పనులు చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నెల రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడవేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. బహిరంగంగా పడేసిన చెత్తను పశువులు, ఇతర జంతువులు తినే ప్రమాదం ఉందని, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.దుకాణదారులు తడి, పొడి చెత్త కోసం ప్రత్యేక బుట్టలను ఏర్పాటు చేసుకుని, చెత్తను వేర్వేరుగా విభజించి పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రాజు నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సత్యన్న, శ్రీకాంత్, వార్డు ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీలు లక్ష్మన్న, గోవిందు, రామాంజనేయులు, సంజీవ కుమార్, ఆదిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 24 జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, అంగన్‌వాడీలకు సెలవు

అదనపు కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్



**చింతూరు సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజు పూసం** తుపాను, భారీ వర్షాల నేపథ్యంలో రేపు (సెప్టెంబర్ 24) జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఏ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం కూడా రేపు నిర్వహించరాదని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగు ణంగా జిల్లా యంత్రాంగం నుంచి వెలువడే సూచనలు, ఆదేశాలను ప్రజలు పాటించాలని కోరారు.

## జిల్లా ఈగల్ టీమ్ కు ఎక్సలెన్స్ అవార్డు!



**మదనపల్లి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** డ్రగ్స్ నిర్మూలన, ఎన్.డి.పీ.ఎస్ కేసుల్లో విశేష సేవలందించిన జిల్లా 'ఈగల్ సెల్' సభ్యుడు పి. శ్రీనివాసులుకు రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మక "ఈగల్ ఎక్సలెన్స్ అవార్డు" దక్కింది.విజయవాడలో ఈగల్ ఐజీపీ శ్రీ ఆకే. రవికృష్ణ ఐపీఎస్ గారి సమక్షంలో రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత చేతుల మీదుగా శ్రీనివాసులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.అవార్డు సాధించి జిల్లా పోలీసు శాఖకు పేరు తెచ్చిన ఆయనను బుధవారం మదనపల్లెలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి పోలీసు అధికారి శ్రీనివాసులును స్ఫూర్తిగా తీసుకొని, జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు.

## ముస్లిం మైనారిటీ వర్గాల అభివృద్ధి పనులపై సమీక్ష.. సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి హామీ.



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ):** స్థాని క మున్సిపల్ కార్యాలయంలో ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ ప్రతినిధులు, మసీదులు, ఈద్గా కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మసీదు, మైనారిటీ కాలనీ మసీదు, కర్నూలు బైపాస్ రోడ్డులోని షహీద్‌ఖానా, ఉర్దూఘర్‌కు కనెక్టివిటీ రోడ్డు, కబరస్తాన్‌కు కాంపౌండ్ వాల్ మరియు నీటి సౌకర్యం, అలాగే సోమగూరు రోడ్డులోని కమ్యూనిటీ స్థలానికి కాంపౌండ్ వాల్ తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. కమ్యూనిటీ ప్రతినిధులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు మరియు కమిటీ ప్రతినిధులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.త్వరలోనే జామియా మసీదు, మైనారిటీ కాలనీ మసీదు, ఉర్దూఘర్, షహీద్‌ఖానా తదితర ప్రాంతాలను స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. కమ్యూనిటీ కమిటీల సహకారంతో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, జామియా మసీదు అధ్యక్షులు, జమాతే అహ్లెహదీస్ మసీదు, హాఫిజ్ మసీదు, సుల్తాన్ మసీదు, నూరాని మసీదు కమిటీ సభ్యులు, టీడీపీ పట్టణ మైనారిటీ నాయకులు, ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులు వంకలు దాటి.. ఆదివాసీలకు అండగా నిలిచి!...

గొల్లగుప్ప వలస గ్రామంలో గౌరీదేవిపేట వైద్య బృందం సేవలు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గౌరీదేవిపేట వైద్యాధికారి దినకర్ పిలుపు





**ఎటపాక, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మారుమూల అటవీ ప్రాంతాల్లోని వలస ఆదివాసీలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్య బృందం ఆదర్శంగా నిలిచింది. మండల పరిధిలోని గొల్లగుప్ప వలస ఆదివాసీ గ్రామానికి చేరుకోవడానికి కురుస్తున్న భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలను దాటుకుంటూ వైద్యాధికారి డాక్టర్ దినకర్ ఆధ్వర్యంలో బుధవారం సిబ్బంది గ్రామానికి చేరుకుని వైద్య సేవలు అందించారు. అనంతరం స్థానిక ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వ్యాధుల పట్ల ముందస్తు అవగాహనతోనే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని లేదా పీహెచ్‌సీకి రావాలని కోరారు. అలాగే ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అందించే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మారుమూల ప్రాంతానికి వచ్చి సేవలందించిన వైద్య బృందానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి సన్మాన సభ

## ఎంపీపీ సేవలను కొనియాడిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

### పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవను నిరంతరం కొనసాగిస్తా వెంకటరెడ్డి





**తాళ్లపూడి, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి న్యూస్** స్థానిక త్రిబుల్ ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం పోలవరం ఎంపీపీగా ఐదేళ్లపాటు సేవలందించిన సుంకర వెంకటరెడ్డికి, ఎంపీటీసీలకు ఘన వీడ్కోలు, ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైసీపీ మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నా ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడు సుంకర వెంకటరెడ్డి అని కొనియాడారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుంచి పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారని పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండటం ఆయన ప్రత్యేకత అని అన్నారు. అనంతరం సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవీ కాలంలో సహకరించిన ప్రజలకు, అధికారులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటానని ప్రజాసేవను నిరంతరం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల వైసీపీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైభవంగా రమణయ్యపేట బాల వినాయకుడి నిమజ్జనం







--9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు

-తీన్మార్ డప్పులు,నృత్యాలతో భారీ ఊరేగింపు

--ఏలేరు నది తీరంలో విగ్రహ నిమజ్జనం

--పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడి ఏర్పాటు

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం రమణయ్యపేటలో దొడ్డి మునలయ్య ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన బాల వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించిన అనంతరం బాల వినాయకుడిని గ్రామ పురవీధుల్లో తీన్మార్ డప్పులు,నృత్యాలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు.అనంతరం ఏలేరు నది తీరానికి చేరుకుని బాల వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బాల వినాయకుడి కృపాకటాక్షాలతో పాటు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సత్తిబాబు, దొడ్డి శివాజీ, దొడ్డి శ్రీను, తుమ్మల సుబ్బు, కర్రి లోవబాబు, ఆళ్ల వెంకన్నబాబు, ఆడారి లోవబాబు, దాడి రమణబాబు, దాడి ప్రకాష్, దొడ్డి శివ, దొడ్డి ఏసుబాబు, మద్దాల శివ, రాపేటి రమేష్, దొడ్డి స్వామి, చిట్టినీడి ఏసుబాబు, సింగులూరి రాజు, సింగులూరి చిన్ని, ఈగల నాగేశ్వరరావు, ఇసరపు రాంబాబు, ఆడారి కార్తీక్, పెంటకోట సాయి, కర్రి వరబాబు, దొడ్డి పవన్, తుమ్మల శ్రీ చైతన్య అభిలాష్, దొడ్డి యస్వంత్‌తో పాటు బాల వినాయక యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలే పోషణ పాఠశాలలు




**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా పడమర బాపట్ల పంచాయతీ, పడమర బాపట్ల సెక్టార్ పరిధిలో బుధవారం పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పోషణ పాఠశాలలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. సున్నా నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ప్రేమతో కూడిన సంరక్షణ, ప్రారంభ ప్రేరణ అందించడం వారి అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.పిల్లల ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, మునగాకు, సీజనల్ పంటలను చేర్చాలని సూచించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా ప్రతి గర్భిణీ లబ్ధి పొందేలా చూడాలని, అంగన్‌వాడీ కేంద్రాలు సమాజ భాగస్వామ్యంతో జవాబుదారీతనంగా పనిచేయాలని అన్నారు. అనంతరం పోషణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మన అంగన్‌వాడీ. మన బాధ్యత అనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధమైన ప్రేమజంటను కాపాడిన శక్తి టీం

- పురుగుల మందు డబ్బాతో మార్కెట్‌లో ఉన్న ఇద్దరిని గుర్తించి అప్రమత్తమైన పోలీసులు
- కౌన్సెలింగ్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింత




**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** కుటుంబ సమస్యలు, ప్రేమ వ్యవహారానికి సంబంధించిన ఇబ్బందులతో తీవ్ర నిర్ణయానికి వచ్చిన ఓ ప్రేమజంటను ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్--2 హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ , హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ రావు ,సిబ్బంది సమయస్ఫూర్తితో గుర్తించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. మార్కెట్ ప్రాంతంలో పురుగుల మందు డబ్బాతో కూర్చున్న యువతీ యువకులను గుర్తించిన పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ప్రమాదాన్ని నివారించారు.ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్--2లో విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావులు బుధవారం విధుల్లో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మార్కెట్ ప్రాంతంలోని ఓ దుకాణం వద్ద ఇద్దరు యువతీ యువకులు అనుమానాస్పదంగా కూర్చొని ఉన్నట్లు, వారి వద్ద పురుగుల మందు డబ్బా ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న శక్తి టీం సభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. మొదట వివాదాలు తెలిపేందుకు నిరాకరించినప్పటికీ ,పోలీసులు వారికి భరోసా కల్పించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పరిస్థితిని వివరించారు. వారి వద్ద ఉన్న పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకుని ప్రాణాలు తీసుకోకుండా అడ్డుకున్నారు. పోలీసుల విచారణలో యువతి జూలీ (22), గజపతినగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా, యువకుడు సూరా అమర్‌నాథ్ (26), కొత్తూరు మండలం రాయల గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. తమ ప్రేమ వివాహానికి కుటుంబ సభ్యులు అంగీకరించరనే భయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పోలీసులకు తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు వెల్లడించారు.అనంతరం ప్రేమజంటను ఆమదాలవలస పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. కొత్తూరు పోలీసులకు కూడా విషయం తెలియజేసి కుటుంబ సభ్యులను అప్రమత్తం చేశారు. శక్తి టీమ్ సిబ్బంది ఇద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చి, సమస్యలను కుటుంబ సభ్యులు, పెద్దలు, పోలీసుల సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదని అవగాహన కల్పించారు.తదుపరి పోలీసు అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ప్రేమజంటను వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. సకాలంలో స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన మహిళా హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావులపై స్థానికంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# పింఛనుదారులకు కేంద్రం ఇచ్చే రూ.200లు పాత పద్ధతిలోనే అందించాలి

**ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి.**

**రాయచోటి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం పింఛనుదారులకు అందిస్తున్న రూ.200 ఆర్థిక సహాయాన్ని గతంలో మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం అందించే పింఛనుతో పాటే నేరుగా లబ్ధిదారులకు అందించాలని ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛనుదారుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని పునఃపరిశీలించాలని ఆయన కోరారు.అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెలో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పింఛనుదారులకు అందించే రూ.200 మొత్తాన్ని ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల ద్వారా తీసుకునే విధానంవల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పలువురు పింఛనుదారులకు బ్యాంకు ఖాతాలు లేకపోవచ్చని, ఖాతాలు ఉన్నప్పటికి బ్యాంకులకు వెళ్లి నగదు తీసుకునే పరిస్థితి ప్రతిఒక్కరికి ఉండదని తెలిపారు.ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు భౌతికంగా బ్యాంకులకు వెళ్లడం కష్టమవుతుందని, రవాణా సౌకర్యం, ఇతర కుటుంబ సభ్యుల సహాయం కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. కొంతమంది లబ్ధిదారులు బ్యాంకు వద్దకు వెళ్లేందుకు అదనపు ఖర్చులు కూడా భరించాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే చిన్న మొత్తాన్ని పొందేందుకు పింఛనుదారులు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు."మీ ఆలోచన మీకు బాగుండొచ్చు.. కానీ పింఛనుదారుల కుటుంబాలకు టెన్షన్ పెట్టొద్దు"కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం విధానపరంగా తమకు అనుకూలంగా అనిపించినప్పటికి, దానివల్ల క్షేత్రస్థాయిలో పింఛనుదారులు ఎదుర్కొనే ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రంగారెడ్డి సూచించారు. కేంద్రం అందించే రూ.200 కోసం పింఛనుదారులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, గతంలో ఏ విధంగా రాష్ట్ర పింఛనుతోపాటు అందించారో అదే విధానాన్ని కొనసాగించాలని కోరారు.దేశవ్యాప్తంగా పింఛనుదారులు కేంద్ర ప్రభుత్వం తమకు మరింత సహాయం చేస్తుందని ఆశిస్తున్నారని, అలాంటి సమయంలో అమలు విధానం కారణంగా లబ్ధిదారులకు ఇబ్బందులు కలగడం సరికాదన్నారు. పైగా బ్యాంకు సిబ్బంది కూడా తమకు రావలసిన పాత బకాయిలకోసం పింఛనుదారులను ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై పునరాలోచించి, గతంలోలాగా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆందోళనకు సిద్ధం- కేంద్ర ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపోతే వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛనుదారులతో




కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఉద్యమ కార్యాచరణ చేపడతామని రంగారెడ్డి తెలిపారు. పింఛనుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. పింఛను పొందే ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రం అందించే ఆర్థిక సహాయం కూడా నేరుగా అందేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## 1,346 పింఛన్ దరఖాస్తుల పరిశీలన :ఎంపీడీవో ఫజల్ రహిమాన్



**బేతంచెర్ల:సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**బేతంచెర్లమండలంలో కొత్తగా పింఛన్ల కోసం అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. వివిధ కేటగిరీలకు సంబంధించి మొత్తం 1,346 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో వృద్ధాప్య పింఛన్లు 582, వితంతు పింఛన్లు 307, దివ్యాంగుల పింఛన్లు 100, డప్పు కళాకారుల పింఛన్లు 141, చెప్పుల కుట్టేవారి పింఛన్లు 206, ఒంటరి మహిళల పింఛన్లు 8, ట్రాన్స్‌జెండర్ పింఛన్లు 2 ఉన్నాయి.దరఖాస్తులను ఎంపీడీవో ఎం. ఫజల్ రహిమాన్ పరిశీలించారు. దరఖాస్తుదారుల అర్హతలు, సంబంధిత ధ్రువపత్రాలను ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశీలించి, తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. ఎంపీడీవో ఫజల్ రహిమాన్ మాట్లాడుతూ, అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన వారి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.

## పి సి ఎస్ ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ , రామాపురం నందు హెచ్.ఐ.వి/ ఎయిడ్స్, టీబీ పై అవగాహన కార్యక్రమం



**రామాపురం సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, సహకారంతో , పి సి ఎస్ ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ రామాపురం నందు హెచ్.ఐ.వి/ఎయిడ్స్, టీబీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా ఓ ఆర్ డబ్ల్యూ జే. సుహాసిని మాట్లాడుతూ కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ. వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఆర్ట్ మందులు, ఏపీ ఎస్ ఏ సి యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , ఓ ఆర్ డబ్ల్యూ జే.సుహాసిని, పి ఇ ఎమ్. రజిత, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 47,570 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు

**25న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం**



**బేతంచెర్ల:సెప్టెంబర్24,(ప్రజా జ్యోతి)** పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 25న మండలంలోని 47,570 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మందులు అందించనున్నట్లు ఎంపీడీవో ఫజల్ రహిమాన్, వైద్యులు డాక్టర్ అబ్దుల్ అలీమ్, డాక్టర్ తాస్లీమా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 10,200 మంది, పట్టణ ప్రాంతంలో 37,370 మంది పిల్లలకు మందులు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, బలహీనత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.అలాగే కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పత్రికలు, మీడియా సంస్థలు విస్తృత ప్రచారం నిర్వహించాలని వారు కోరారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి ఉత్సవాల సందర్భంగా బీవీ స్మారక కబడ్డీ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బివి.



**గోనెగండ్ల, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ):**మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న బీవీ స్మారక కబడ్డీ టోర్న మెంట్ పోస్టర్లను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీవీ టీమ్ మరియు ట్రాక్టర్ యూనియన్ల ఆధ్వర్యంలో, ఎద్దుల బండలగూడు పోటీలు, మరియు కళాకారులచే నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 1న జడ్పీహెచ్ పాఠశాల మైదానంలో జరగనున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ క్రీడలు, కళలు మరియు సాంస్కృతిక సంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉపయోగ పడతాయని ఎమ్మెల్యే తెలిపారు.కబడ్డీ వంటి క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, టీమ్ స్పిరిట్ మరియు పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొంటూ, టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ కురవ మల్లయ్య , పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ మండల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాచాని శివ శంకర్ గారి కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి.



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ) :** పట్టణంలోని శక్తి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు మాచాని శివ శంకర్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సతీష్‌కు సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

**ప్రత్తిపాడులో దాకారపు కృష్ణ సమక్షంలో చెక్కు పంపిణీ**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడికి చెందిన నామాల సత్తిబాబు కుమారుడు సతీష్ కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బుధవారం ప్రత్తిపాడులో అందజేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా గజ్జనపూడి టీడీపీ నాయకుడు దాకారపు కృష్ణ సమక్షంలో సతీష్‌కు చెక్కును అందించారు.

# కోడిగుడ్లు, చిక్కీలు లలో అవినీతికి పాల్పడిన డీఈఓ ను సస్పెండ్ చేయాలి

**నల్ల రిబ్బన్లు, చెవుల్లో పూలు పెట్టుకుని యూఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ పి నిరసన**



**రాయచోటి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)పై వచ్చిన కోడిగుడ్లు, చిక్కీలకు సంబంధించిన ఆరోపణలపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ యూఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ పి ఆధ్వర్యంలో బుధవారం రాయచోటి నేతా సర్కిల్ ఎదురుగా ఉన్న జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు నల్ల రిబ్బన్లు పెట్టుకొని, చెవుల్లో పూలు పెట్టుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవకుమార్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ కోడిగుడ్లు, చిక్కీల వ్యవహారంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అంశాలపై కింది స్థాయి అధికారులతోనే విచారణ నిర్వహిస్తే వాస్తవాలు పూర్తిగా వెలుగులోకి వచ్చే అవకాశం లేదన్నారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలనే లక్ష్యానికి విఘాతం కలిగించే విధంగావ్యవహరిస్తున్నారు. ఇలాంటి డిఇఓ పై ప్రభుత్వం కఠినంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారు దృష్టి సారించి, పూర్తి స్థాయి విచారణకు ఆదేశించాలని కోరారు.అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి అదనంగా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, రెండు బాధ్యతల నిర్వహణపై కూడా సమగ్రంగా పరిశీలన జరపాలని నాయకులు కోరారు. డైట్ కళాశాలకు సంబంధించి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై కూడా విచారణ జరపాలని అన్నారు.ఒకే అధికారి జిల్లా డీఈవో, మదనపల్లె డిప్యూటీ డిఇఓ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ వంటి బాధ్యతలను ఏకకాలంలో నిర్వహించడం వల్ల పరిపాలనా పరంగా ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం పరిశీలించాలని వారు కోరారు. విద్యాశాఖలో పారదర్శకత లేకుండా పోతుంది అన్నారు. ఈ అంశాలపై నిష్పక్షపాత విచారణ జరిపించి, తప్పు నిర్ధారణ అయితే సంబంధిత డీఈవో పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గణేశ్ రాయల్, శెట్టిపల్లి సాయి హేమంత్, మనోజ్, అఫ్రీద్, శోహిల్, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి యం డి పి ఎస్ నూతన కమిటీ నియామకం

**అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్ సూచనల మేరకు జిల్లా ఇంచార్జ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో మదనపల్లి యం డి పి ఎస్ నూతన కమిటీ నియామకం.**



**మదనపల్లి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి పట్టణంలో మాదిగ దళ పోరాట సమితి ( యం డి పి ఎస్)వ్యవస్థాపకులుడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు యం డి పి ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్ సూచనలతో జిల్లా ఇంచార్జ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో మాదిగ దళ పోరాట సమితి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ వేణుగోపాల్ మాట్లాడుతూ యం డి పి ఎస్ కమిటీలోని సభ్యులు ప్రతి ఒక్కరూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు మాదిగ దళ పోరాట సమితి (యం డి పి ఎస్) సిద్ధాంతాలకు అనుగుణంగా మాదిగలు అన్ని రంగాలలో అగ్రవర్ణ కులాలతో సమానంగా అభివృద్ధి చెందే దిశగా మన మాదిగ జాతి బిడ్డలకు ఏ సమస్య వచ్చినా వెనువెంటనే స్పందించిఆ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ నూతన కమిటీలో యం డి పి ఎస్ మదనపల్లె మండల అధ్యక్షులుగా ఎం. శ్రీనివాసులు, మండల ఇన్చార్జి పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రామ్మూర్తి,మండల గౌరవ అధ్యక్షులు కళ్యాణ్, మండల అధికార ప్రతినిధి మద్దిలేటి, మండల ప్రధాన కార్యదర్శి బన్నీ, మండల కార్యదర్శి రోహిత్, మండల ప్రచార కార్యదర్శి అనిల్, మండల కోఆర్డినేటర్ నాగేంద్ర,మండల సలహాదారులు ఆదినారాయణ, కౌశిక్, హేమంత్ లన్ను మండల కమిటీలో నియమించడం.

## అందరి సహకారం మరువలేనిది....

**– అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.....**

**– ప్రజా ప్రతినిధులను సన్మానించిన అధికారులు**



**చాగలమర్రి సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి న్యూస్) ;** ఎంపీపీగా తన హయాంలో చాగలమర్రి మండలంలో ఎంతో అభివృద్ధి చేశామని, అందుకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు అన్నారు. బుధవారం ఎంపీడీవో తాహీర్ హుసేన్ ఆధ్వర్యంలో మండల చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. ఈనెల 23తో తమ పదవీకాలం ముగిసిందని తెలుపుతూ, గ్రామాల్లో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు సమస్యల్లేకుండా అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని ఎంపీపీ కోరారు. అనంతరం ఎంపీపీ వీరభద్రుడు, జడ్పిటీసీ లక్ష్మీదేవి,వైస్ ఎంపీపీలు రఫి, ఆశీర్వాదమ్మ, ఎంపీటీసీలను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దారు పణీంద్రుడు, ఏఓ రంగనేతాజీ, వైద్యాధికారులు దీపాకుమారి, నందిని, ప్రత్యూష, ఎంఈఓలు శేషశయ నారెడ్డి,న్యామతుల్లా,డిప్యూటీ ఎంపీడీఓ తారకేశ్వరి, ఏఈలు కొండారెడ్డి, జగ్గయ్య, నవీన్, రమణయ్య,రాణి,ఏఓ రాజేంద్రప్రసాద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుశీల,హెచ్సి రఫి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాముకాటుకు మహిళ మృతి!..

**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పాముకాటుకు గురై మహిళ మృతి చెందింన సంఘటన బుధవారం, మండలంలో చోటు చేసుకుంది. వడ్డీగూడెం గ్రామానికి చెందిన కోట్ల లక్ష్మీ నరసమ్మ, (60)అనే ఆమె వరరామచంద్రాపురం, గ్రామంలోని తన కూతురు ఇంటివద్ద ఉంటుంది. ఈమెబుధవారం సాయంత్రం వర్షంకొద్దిగా తగ్గడంతో ఆసమయంలో వాకిలి ఊడుస్తుండగా చిన్నపాము పిల్లకాటువేసింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన, వెంటనే రేఖపల్లి, ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా,వైద్యులు ప్రథమ చికిత్సఅందించి, కోతులగుట్ట వైద్యశాల కుతరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం,అంబులెన్స్ వాహనంలోభద్రాచలం తరలించారు. భద్రాచలంలోనీ ఏరియా వైద్యాలలోని వైద్యులు పరీక్షించి ఆమెమృతి చెందిందని ధ్రువీకరించారు.

# మండల అభివృద్ధికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

**మండల సమావేశంలో ఎంపీపీ గోకుల్ లక్ష్మి**




**ప్రజాజ్యోతి న్యూస్ – ప్యాపిలి** గత ఐదు సంవత్సరాల మండల పరిషత్ అధ్యక్షురాలిగా బాధ్యత చేపట్టిన తరు వాత మండల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షు గోకుల్ లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం ఎంపిపి గోకుల్ లక్ష్మి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సమావేశానికి అతికొద్ది మంది అధికారులు హాజరై తమశాఖలకు సంభందించిన సమాచారం వివరాలను సమా వేశంలో వివరించారు. ఈసందర్భంగా యంపీపీ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టితో భాధ్యతగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండ లంలో పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా విద్యుత్తు సమస్యలు లేకుండా చూడా లని సమన్వయంతో బాధ్యతగా మం డల సమగ్ర అభివృద్ధికి ప్రజా సమ స్యల పరిష్కారానికి కృషిచేయాలనితెలిపి ఐదు సంవత్సరాలుగా ఎంపిపి పనిచేసిన తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞ తలు తెలుపుతున్నట్లు అన్నారు. అనంతరం యంపీపీ, జడ్పి టిసి, వైస్ యంపీపీలు, ఎంపిటిసిలు, కోఅప్షన్ సభ్యులకు అధికారులు అభిమానులు ఘనసన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈసమావేశంలో మండల అధికారులు,ఎంపీటీసీలు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 39 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినగుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో రూ.39 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 2వ వార్డు ఏపీ ఫంక్షన్ హాల్ సమీపంలో రూ.22 లక్షలతో, ప్రతిభ స్కూల్ సమీపంలో రూ.5 లక్షలతో, పాత శివాలయం సమీపం లో రూ.5 లక్షలతో, బళ్లారి రోడ్డు హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.8 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణా నికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు బాటలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల అనంతరం నిర్వహించిన 'శుభోదయం' కార్యక్రమంలో వార్డు వార్డుకు వెళ్లి ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో వందల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని నారాయణస్వామి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, సంక్షేమంపైనే దృష్టి పెట్టి మౌలిక వసతుల అభివృద్ధిని విస్మరించారని ఆయన విమర్శించారు. గుంతకల్లులో గత ఐదేళ్ల కాలంలో వైసీపీ నాయకులు చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని గుమ్మనూరు నారాయణ స్వామి కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

**-ఎమ్మెల్యే సత్యప్రభ**

**ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడులోని టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో విస్తృతంగా చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని,అందరూ ఐక్యతతో సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సత్యప్రభ సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కన్నబాబు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ఏలేశ్వరం మండల, టౌన్, రౌతులపూడి మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మూది నారాయణస్వామి, తమరాల సత్యనారాయణ, నాయకులు పసల సూరిబాబు, బొదిరెడ్డి గోపి, ఉత్తరకంచి మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ, దనేకుల భద్రం, అడ్డాల త్రిమూర్తులు,యర్రాబత్తుల గోవింద్ నాయుడు, బద్రి రామారావు, సూతి ప్రభాకర్, బుద్ధ సూర్యప్రకాష్, గాబు కృష్ణమూర్తి, వెలుగుల నాని, కొప్పన నాని, రామిశెట్టి మునిసిబు, రుచి రమేష్ తదితరులు పాల్గొన్నారు సంబంధించిన చెక్కును బుధవారం ప్రత్తిపాడులో అందజేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా గజ్జనపూడి టీడీపీ నాయకుడు దాకారపు కృష్ణ సమక్షంలో సతీష్కు చెక్కును అందించారు.

## ముగతిలో ఘనంగా శ్రీ సద్గురు దస్తగిరయ్య తాత ఉరుసు




**నందవరం, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ):** ముగతి గ్రామంలో శ్రీ సద్గురు దస్తగిరయ్య తాత ఉరుసు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా బుధవారం గంధం కార్యక్రమం, గురువారం ఉరుసు వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉరుసు సందర్భంగా గ్రామంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలునిర్వహించనున్నారు.ఉరుసు వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి,శ్రీ పృద్దేశ్వర స్వామి వారి దేవస్థానములలో ఆభరణాలు తనిఖీ.




**ఆలమూరు సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కోనసీమ ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం మరియు శ్రీ పృద్దేశ్వర స్వామి వారి దేవస్థానములలో ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి జరిగే వెండి మరియు బంగారు ఆభరణములు తనిఖీలో భాగంగా బుధవారం సదరు రెండు దేవస్థానముల బంగారం మరియు వెండి నగలు తనిఖీ అధికారి వి పళ్ళంరాజు,దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఆధ్వర్యంలో చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి, గ్రామ పెద్దలు,ఆలయ కార్యనిర్వహణాధికారి వారి సమక్షంలో తనిఖీ నిర్వహించి అన్ని ఆభరణములు రికార్డుల ప్రకారం కరెక్ట్ గానే ఉన్నాయని మరియు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన వెండి,బంగారు ఆభరణములు కూడా తూకములు వేయించి రిజిస్టర్ నందు నమోదు చేసి ఇన్సూరెన్స్ చేయించి బ్యాంకు లాకర్ నందు భద్రపరచుట జరిగినదని ఆలయ కార్యనిర్వహణాధికారి చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు తెలియజేసారు.

## నేడు కంబదూరు కు : మాజీ ఎంపీ తలారి రంగయ్య రాక



**కంబదూరు సెప్టెంబర్:23 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన కరిగాన పల్లి వారి తోటలో ఉన్న ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపం నందు గురువారం జరిగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంబదూరు మండల జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు కో ఆప్షన్ నెంబర్ కు జరిగే పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, హాజరుకానున్నట్లు స్థానిక వైసీపీ నాయకులు తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం, పార్టీ శ్రేణులకు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం జరగనుంది

# ఎమ్మిగనూరు మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ):**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర సీఈసీ సభ్యులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మిగనూరు మండల పరిషత్ పాలకవర్గంలో ప్రజాప్రతినిధులుగా సేవలందించిన వారికి పదవీకాలం ముగిసిన సందర్భంగా బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపీపీలు, జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు చెన్నకేశవ రెడ్డి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బనవాసి బసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారిని నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్ల కేశన్న మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాజకీయంగా అవకాశం కల్పించి నాయకుడిగా తీర్చిదిద్దిన చెన్నకేశవ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఆయన నాయకత్వంలో మండలంలో రోడ్లు, సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్లతో పాటు పలు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. బనవాసి బసి రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవకు పదవులతో సంబంధం లేదని, పదవులు శాశ్వతం కాకపోయినా ప్రజలతో ఏర్పడిన సంబంధాలు, ప్రజల కోసం చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయని అన్నారు. పదవీకాలం ముగిసినా ప్రజలకు, పార్టీకి అండగా నిలిచి ప్రజాసేవ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులపై 'ఆరా'!

**దుకాణాల వేలం నగదుపై డీఎల్‌పీఓ విచారణ**

**పంచాయతీ నిధుల్లో అక్రమాలు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు: డీఎల్‌పీఓ తిమ్మక్క**





**హోళగుంద, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మేజర్ గ్రామ పంచాయతీలో దుకాణాల వేలం ద్వారా సమకూరిన నిధుల వ్యవహారంపై అధికారులు విచారణ చేపట్టారు. పంచాయతీకి రావాల్సిన నగదు వసూళ్లు, టెండర్‌దారులకు రశీదుల జారీ, బిల్లుల చెల్లింపుల్లో జాప్యంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆదోని డీఎల్‌పీఓ తిమ్మక్క బుధవారం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఇటీవల పంచాయతీ అధికారుల వ్యవహారశైలిపై వెలువడిన కథనాల నేపథ్యంలో కర్నూలు డీపీఓ భాస్కర్ ఆదేశాల మేరకు ఈ విచారణ చేపట్టినట్లు డి ఎల్ పి ఓ తెలిపారు. 2026 మార్చిలో నిర్వహించిన దుకాణాల వేలానికి సంబంధించిన రికార్డులు, నగదు లావాదేవీలు, డిపాజిట్లు, బిల్లుల చెల్లింపుల వివరాలను డీఎల్‌పీఓ పరిశీలించారు. పలువురు దుకాణదారులతో నేరుగా మాట్లాడి వారి నుంచి వివరాలు సేకరించారు.

**ప్రభుత్వ ఖజానాకు నేరుగా జమ చేయాలి**

పంచాయతీకి సంబంధించిన నగదును వ్యక్తుల చేతికి ఇవ్వకుండా, ఇకపై దుకాణదారులు ఫోన్‌పే తదితర డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా నేరుగా ప్రభుత్వ ఖజానాకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీఓ సూచించారు. వేలం ద్వారా వచ్చిన డిపాజిట్ మొత్తాల స్వీకరణ, వాటి వినియోగం, బిల్లుల చెల్లింపుల్లో జరిగిన జాప్యంపై అధికారులను ఆమె ప్రశ్నించారు.

**రశీదుల కోసం తిప్పుకోవడం సరికాదు**

డిపాజిట్, వేలం మొత్తాలకు సంబంధించి రశీదులు ఇవ్వకుండా దుకాణదారులను కార్యాలయం చుట్టూ తిప్పుకోవడంపై డీఎల్‌పీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లావాదేవీల్లో పారదర్శకత పాటించాలని, ప్రతి చెల్లింపునకు సంబంధించి తక్షణమే రశీదులు జారీ చేయాలని అధికారులకు సూచించారు.

**నిధుల దుర్వినియోగం తేలితే చర్యలు**

పంచాయతీ నిధులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని డీఎల్‌పీఓ స్పష్టం చేశారు. విచారణలో భాగంగా పరిశీలించిన పలు రికార్డులను ఆమె వెంట తీసుకెళ్లారు. పూర్తి స్థాయి పరిశీలన అనంతరం నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. అవకతవకలు, నిధుల దుర్వినియోగం రుజువైతే బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్ గౌడ్, చెన్నయ్య, సీనియర్ అసిస్టెంట్ తిమప్ప,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక పర్యటన



**నహుస్నాబాద్** హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, హాస్టల్‌లోని వసతులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులను వేర్వేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను మంత్రి స్వయంగా నోట్ చేసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులతో కలిసి ప్రతిరోజూ సిబ్బందిలో ఒకరు భోజనం చేయాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసి భోజనం, వసతులపై వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాను హుస్నాబాద్ వచ్చినప్పుడు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తాననీ విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుంటాననీ, విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా నాకు చెప్పే హక్కు ఉంది. నేను మీ గార్డియన్‌గా ఉంటాను అని మంత్రి విద్యార్థులతో అన్నారు. బాయ్స్ హాస్టల్‌లో బాత్రూమ్ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, మంచి ఆహారం, రవాణా సదుపాయాలు కల్పించడం తన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో 29న జాబ్ మేళాను విజయవంతం చేయండి......

**గోడపత్రికలను విడుదల చేస్తున్న కళాశాల యాజమాన్యం.......**



**చాగలమర్రి , సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ నెల 29న నిర్వహించే జాబ్‌మేళాను విజయవంతం చేయాలని కళాశాల కరస్పాండెంట్‌లు రఘురామ్, ఆర్ఎస్ రమణ గుప్తా లు కోరారు. బుధవారం కళాశాలలో జాబ్‌మేళా కరపత్రాలను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 ప్రముఖ కంపెనీలలో 125 ఉద్యోగాలకు ప్రభుత్వం ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నదన్నారు. కావున ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షాబుద్దీన్, ఏవో ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, శేషయ్య, విద్యాసాగర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది రామాంజనేయులు,మాధవకృష్ణయ్యలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**హుజురాబాద్ :** హుజురాబాద్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్సారెస్పీ కెనాల్‌లో నీటి ప్రవాహం లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి కెనాల్‌లో నింపడంతో పాటు, ఇసుక బస్తాలను అడ్డుగా పేర్చి నీటిని నిల్వ చేస్తున్నారు. సుమారు 150కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. కెనాల్‌లో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని తెలిపారు. నిమజ్జనం ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగుతుందని, భక్తుల భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఉత్సాహంగా లడ్డూ వేలం పాట

**- రూ.12 ,317 కు కైవసం చేసుకున్న కె ప్రసాద్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం హాస్పిటల్ వీధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నాడు వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టుషాలి సంఘం అధ్యక్షులు పూండ్రు రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మలిపేద్ది వెంకటరావు దండ మధుసుధాన రావు, కోరుకొండ సాయి కుమార్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాట అంగరంగ వైభవంగా డప్పులు తో ఉత్సాహంగా సాగింది. పెద్దలు , యువకులు పాల్గొనగా కె ప్రసాద్ రూ.12,317 లకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.

## కూచిపూడి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, సెప్టెంబర్ 23,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన తాళ్లపూడి క్లస్టర్-1 కన్వీనర్ కూచిపూడి గణపతి తండ్రి కూచిపూడి సుబ్రహ్మణ్యం అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట ఆళ్ల హరిబాబు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, కాకర్ల సత్యేంద్ర, బొడ్డు కేశవ, బొల్లిన నాగేంద్ర, దొంగ రామకృష్ణ, తాళ్లూరి ప్రసాద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు

## వర్షపునీటితో చెరువులా దర్శనమిస్తున్న తాళ్లపూడి ప్రధాన రహదారి



**తాళ్లపూడి, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ప్రధాన రహదారి పరిస్థితి దారుణంగా మారింది. లక్షలు ఖర్చు చేసి మరమ్మత్తులు చేశామని చెప్పుకున్న రోడ్డు చిన్నపాటి వర్షానికే చెరువుగా మారింది. పంచాయతీ కార్యాలయ సమీపం, మరియు గడియారం సెంటర్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూలు పిల్లలు, మహిళలు మురుగు నీటిలోనే నడవాల్సి వస్తోంది. మరమ్మత్తుల పేరుతో లక్షలు ఏమయ్యాయి? కేవలం కంకర చల్లి చేతులు దులుపుకున్నారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే ఇందుకు కారణమని కార్యాలయం ముందే ఇలా ఉంటే ఊర్లో పరిస్థితి ఏమిటని మండిపడుతున్నారు. ఇది రోడ్డు కాదు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దమని ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

## కొనసాగుతున్న వీఆర్ఏల నిరసన దీక్ష......

**మండల రెవెన్యూ కార్యాలయ ఎదుట వీఆర్ఏల నిరసన......**




**చాగలమర్రి , సెప్టెంబర్ 23 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపడుతున్న నిరసన దీక్ష బుధవారం కూడా కొనసాగింది. తమ సమస్యల పరిష్కారం కోరుతూ గత ఏడు రోజులుగా వీఆర్ఏలు రోజువారి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు అబ్దుల్‌గఫార్,కార్యదర్శి నరసింహలు మాట్లాడుతూ తమ సమస్యలను పరిశీలించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, పే స్కేలు అమలు చేస్తూ అర్హులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. కనీస వేతనాలతో పాటు నామినీలకు వీఆర్ఏలుగా నియామకం, పదోన్నతి 30 నుంచి 70 శాతానికి పెంచాలని కోరారు. ప్రభుత్వం స్పందించేంత వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు



# మహేష్ బాబు 'వారణాసి' షూటింగ్ పూర్తి.. ఇక చివరి దశ పనులు జరుపుకుంటున్న రాజమౌళి చిత్రం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ చిత్రం 'వారణాసి'. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాలకు భిన్నంగా మరింత విస్తృతమైన ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా 'వారణాసి' నిలుస్తోంది. ఈ సినిమా ద్వారా మహేష్ బాబు తొలిసారి రాజమౌళితో కలిసి పనిచేస్తుండటంతో అభిమానుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ ఈ చిత్రంపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథ, పాత్రలు, చిత్రీకరణ, నిర్మాణ విలువలను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించింది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. 'వారణాసి'లో మహేష్ బాబు చేయాల్సిన షూటింగ్ భాగం పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో ఇక మహేష్ బాబు తన తదుపరి పనులపై దృష్టి పెట్టేందుకు సిద్ధమవుతున్నారనే చర్చ మొదలైంది. అయితే చిత్ర బృందం నుంచి ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రాజమౌళి సినిమా అంటే ప్రతి సన్నివేశాన్ని అత్యంత జాగ్రత్తగా తెరకెక్కించడం, అవసరమైన స్థాయిలో భారీ సెట్స్, విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ సన్నివేశాలు రూపొందించడం సహజం. అందుకే 'వారణాసి' షూటింగ్ విషయంలోనూ భారీ షెడ్యూల్స్ కొనసాగుతున్నాయి. మహేష్ బాబు తన భాగాన్ని పూర్తి చేసుకున్నా.. మిగిలిన నటీనటులతో కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణ ప్రకారం 'వారణాసి' ప్రధాన షూటింగ్ అక్టోబర్ మొదటి వారంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే భారీ స్థాయి నిర్మాణం కావడంతో షూటింగ్ పూర్తయిన తర్వాత కూడా పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక పనులకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సినిమా కథ, నేపథ్యం, పాత్రల వివరాలను చిత్ర బృందం పూర్తిగా రహస్యంగా ఉంచుతోంది. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు, టైటిల్‌కు సంబంధించిన సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా మహేష్ బాబు పాత్ర ఎలా ఉండబోతోంది? ప్రియాంక చోప్రా పాత్ర ఏ స్థాయిలో ఉంటుంది? పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతోంది? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

# ప్యారడైజ్'.. నిజమైన ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది లేదన్న నాని



తన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలపై వచ్చిన కోర్టు ఉత్తర్వుల విషయంలో నేచురల్ స్టార్ నాని పూర్తి స్పష్టత ఇచ్చారు. బెంగళూరు కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆర్డర్ కేవలం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో సృష్టించిన ఫేక్ పోస్టులు, బాట్లకు మాత్రమే వర్తిస్తుందని, నిజమైన ప్రేక్షకుల అభిప్రాయాలకు కాదని తేల్చి చెప్పారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే హక్కు ప్రేక్షకులకు ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమా టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కొందరు కావాలనే ఏఐ టెక్నాలజీ ఉపయోగించి నకిలీ, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, నిర్మాత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పీ బెంగళూరు సివిల్ అండ్ సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, సెప్టెంబర్ 19న న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై ముంబైలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ... కొంతమంది డబ్బులు ఇచ్చి బాట్లతో, ఏఐ టెక్నాలజీతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పోరాటం అలాంటి వారిపైనే తప్ప, నిజమైన సినీ ప్రియులపై కాదని ఆయన వివరించారు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు తమ విమర్శలను, అభిప్రాయాలను ఎలాంటి భయం లేకుండా చెప్పవచ్చని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రేపు (సెప్టెంబర్ 24) 'ది ప్యారడైజ్' విడుదల కానుంది. ఇప్పటికే సెప్టెంబర్ 23 రాత్రి పలు నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# మనం పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం? ఎయిర్‌పోర్ట్‌లో ధనుశ్‌కు ఊహించని ప్రశ్న, నవ్వుతూ దాటేసిన హీరో!

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన చిత్రం 'రాయన్' కు ఉత్తమ తమిళ చిత్రంగా జాతీయ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఈ వేడుకల అనంతరం చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పయణమవుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న ఒక మీడియా రిపోర్టర్ సరదాగా ధనుష్‌ను ఉద్దేశించి, (మనం రాజకీయ పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం?) అని ప్రశ్నించారు. సీఎం విజయ్ తర్వాత ధనుష్ కూడా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న వార్తల సందర్భంగా ఈ ప్రశ్నను రిపోర్టర్ అడిగారు. అయితే ఈ ఊహించని ప్రశ్నకు ధనుష్ ఎలాంటి సీరియస్ వ్యాఖ్యానాలు చేయకుండా, కేవలం చిరునవ్వు నవ్వుకుంటూ అక్కడి నుంచి సైలెంట్‌గా వెళ్లిపోయాడు ధనుష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# అదరగొట్టేసిన రష్మిక మందన్నా.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా మైసా టీజర్ వ్యూస్



కన్నడ భామ రష్మిక మందన్నా తొలిసారి యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుపూ సినిమాపై అంచనాలు పెంచేస్తుందని తెలిసిందే. ఇక రెండు రోజుల క్రితం లాంచ్ చేసిన టీజర్ రష్మిక మందన్నాలోని మరో యాంగిల్‌ను చూడబోతున్నట్టు చెప్పేస్తుంది. డీగ్లామరైజ్‌డ్‌గా యాక్షన్ అవతార్‌లో గూస్‌బంప్స్ తెప్పించే యాక్టింగ్‌తో అదరగొట్టేస్తుంది. మైసా టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్ లాంచ్ చేసిన కొన్ని గంటల్లోనే 25 మిలియన్లకుపైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. రష్మిక మందన్నా ఊహించని లుక్‌లో అదరగొట్టేస్తూ.. విజయశాంతిని గుర్తుకు తెస్తోందంటూ కామెంట్లు పెడుతున్నారు మూవీ లవర్స్. ఈ మూవీలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని టీజర్‌తో తెలిసిపోతుంది. మైసా సినిమాతో ఘుఃఱఅసతీఖు ౢాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెబ్యూ డైరెక్టర్ ఎంట్రీతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేయడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.

# రూ. 100 కోట్ల వసూళ్లు.. 'మండాడి' టీమ్‌పై కమల్ హాసన్ ప్రశంసలు!



ప్రముఖ నటుడు సూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మండాడి' ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల వసూళ్లను రాబట్టి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, లెజెండరీ నటుడు కమల్ హాసన్ ఈ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మత్స్యకారుల జీవితాలు మరియు సంప్రదాయ పడవ రేసుల (పాయ్ మార పడగు) నేపథ్యంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూరితో పాటు సుహాస్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 10న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ. 109.25 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించింది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన కమల్ హాసన్ చిత్రబృందానికి కలుసుకుని సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక కమల్ హాసన్‌ను కలవడం తన జీవితంలో మరువలేని క్షణమని హీరో సూరి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. "డాక్టర్ కమల్ హాసన్ సర్, మీ నిస్వార్థమైన ప్రేమ, శక్తివంతమైన మాటలు, దీవెనలు మా మండాడి ప్రయాణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి" అంటూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు మతిమారన్ పుగళేంది కూడా స్పందిస్తూ, సినిమా రంగంలో సీనియర్ విద్యార్థి, నిరంతరం స్ఫూర్తినిచ్చే కమల్ హాసన్‌ను కలవడం సంతోషంగా ఉందని, తమ చిత్రాన్ని అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో ప్రతినాయక పాత్రలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ మాట్లాడుతూ, కొన్ని క్షణాలు మనల్ని నిశ్చేష్టులను చేస్తాయి. నట దిగ్గజం కమల్ హాసన్ సర్ పక్కన నిలబడటం నా కల సాకారమైన క్షణం అంటూ తన ఆనందాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,